

మంత్రివర్గ సమావేశంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి

వైఎస్ఆర్
కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 24 జూన్ 2026

# 24న ఘన వ్యర్థాల నిర్వహణ నియంత్రణపై జిల్లా స్థాయి వర్క్ షాప్

**ఉమ్మడి కడప జిల్లా సీఈవో సుబ్రహ్మణ్యం**



**రాయచోటి, జూన్ 23, ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖల ఆధ్వ ర్యంలో ఈనెల 24న కడపలో ఘన వ్యర్థాల నిర్వహణ నియమాల అమలుపై జిల్లాస్థాయి వర్క్ షాపును నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి కడప జిల్లా సీఈవో సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. కడప నగరంలోని మెడ కన్వెన్షన్ సెంటర్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు ఐదు గంటల వరకు వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు తెలిపారు. వర్క్ షాప్ కు ఉమ్మడి కడప జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు ఈవోపీఆర్డీలు, డిప్యూటీ ఎంపీడీవో లు,ఎంపీడీవోలు తప్పక హాజరు కావా లని కోరారు. వర్క్ షాప్ లో గ్రామీణ ప్రాంతాల్లో ఘన వ్యర్థా ల నిర్వహణ, నియ మాల సమర్థవంత మైన ఆమలు, వ్యర్థాల సేకరణ, వర్గీకరణ, శుద్ధి, పునర్వి నియోగము, పారిశుద్ధ నిర్వహణ ప్రజల బాగా స్వామ్యం తదితరాలపై సమగ్ర మైన చర్చ జరుగు తుంద న్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యల సాధనకు చేపట్టవలసిన కార్యాచరణ పై అధికారులకు మార్గదర్శకాలు అందించనున్నట్లు వివరించారు.

# కంచె కూడా పీకలేకపోయారు !!

## నేతలంటే రెవెన్యూకు వణుకా?

**పీజీఆర్ఎస్ నివేదిక సాక్షిగా.. అమర్నాథ్ రెడ్డి**
**కబంధహస్తాల్లో 114 ఎకరాల ప్రభుత్వ భూములు**
**కలెక్టర్‌కు నివేదిక పంపి 6 నెలలు..**
**వార్త చేతిలో తాసిల్దార్ నివేదిక**



ఆకేపాడులో కొండెక్కిన కబ్జా

**రాజంపేట, జూన్ 23 ప్రభాతవార్త :**
ఒక సామాన్యుడు ఎకరా భూమి ఆక్రమిస్తే ఇది ప్రభుత్వ భూమి అని బోర్డు పెడుతుంది రెవెన్యూ శాఖ. ఈ స్థలంలోకి ప్రవేశిస్తే సివిల్, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని బోర్డులో తహసిల్దార్ హెచ్చరిస్తారు. ప్రభుత్వం భూమిని ఆక్రమించి కంచి ఏర్పాటు చేసి ఉన్నట్లయితే కంచెను పీకి ఫోటోలు పత్రికల వారికి పంపుతారు. ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరి స్తారు. మరి ఒక శాసనసభ్యుడు ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 114 ఎకరాల ప్రభుత్వంలో ఆక్రమించి కంటి వేసినట్లు గుర్తించి కలెక్ట రుకు నివేదిక పంపారు. అయితే కంచి పీకలేదు. చర్యలు తీసు కోలేదు. సామాన్యుడైతే స్పందిస్తారు, చర్యలు తీసుకుంటారు. ఈ చట్టం బడా నేతలకు వర్తించదా?వారంటే రెవిన్యూకు వణుకా?రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మంగా భావించే ప్రజా పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) లో జిల్లా కలెక్టరుకు అందిన ఫిర్యాదు సాక్షిగా వందల ఎకరాల భూములు ప్రభుత్వ ఆక్రమణకు గురైనట్టు నిజమేనని రెవె న్యూ అధికారులు తేల్చారు. దీనికి సంబంధించి **వార్త** అందిస్తున్న ప్రత్యేక కథనం ఇది. 28.04.2025న అన్నమయ్య జిల్లా కలెక్ట రుకు ప్రజా పరిష్కార వేదికలు రాజంపేట మండలంలోని శేషమాం బపురం, ఆకేపాడు, మందపల్లె, శ్రీరంగరాజుపాలెం రెవిన్యూ గ్రామా ల పరిధిలో వందల ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైన ట్లు చుండు సుధీర్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. పిజిఆర్ఎస్ (అన్నమ య్య 202504284644) ఫిర్యాదు పై సమగ్ర విచారణకు అప్పటి కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టర్ ఉత్తర్వుల మేరకు నివేదిక పంపాలని రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన అప్పటి రాజం పేట తాసిల్దార్ పీర్ మున్నీని ఆదేశించారు. ఈ మేరకు తాసిల్దార్ పైన పేర్కొన్న నాలుగు రెవెన్యూ గ్రామాల పరిధిలో ఆకేపాటి అమ ర్నాథరెడ్డి , ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి,ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి (మురళిరెడ్డి)లు ఆక్రమించిన భూములపై విచారించి నివేదిక పంపా లని ఆదేశించారు. తాసిల్దార్ ఆదేశాలతో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారులు విచారించి నివేది కను తాసిల్దార్‌కు నివేదించారు. ఈ నివేదిక ప్రకారం శోత్రియం భూమి అయిన శేషమం పురం రెవెన్యూ పొలంలో 67/1 , 67/2 ( ఖాతా నెంబర్లు 381, 382), ఆకేపాడు రెవెన్యూ పొలంలో 1277, 1285, 1286 ,1294 ,1295, 1299, 1230, 1300, 1301,1302 1303, 1304, మందపల్లి రెవెన్యూ పొలంలో సర్వేనెంబర్ 777, 778 ,810 ,812, 813,814, 815, 816, 817, 821,552, 553, 554, శ్రీరంగరాజుపురం రెవెన్యూ పొలం లో సర్వేనెంబర్ 72,36,37 సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూములు ఆక్ర మించింది నిజమేనని తేల్చారు. అసైన్మెంట్ డీకేటి రిజిస్టర్లను కూడా పరిగణలకు తీసుకొని నివేదిక ఇచ్చారు. ఈ నివేదిక రిఫరెన్స్ నెంబర్ ఏ/ 736/2025 తేదీ. 2.12.2025 ప్రకారం 1277/ 1లో 2.25 ఎకరాలు, 1277)2 లో 1. 50 ఎకరాలు ,1277/3లో 1. 50 ఎకరాలు, 1277/4లో 1.50ఎకరాలు, 1277.5 లో1. 50 ఎక రాలు, 1277/6లో 1.50 ఎకరాలు,1277/ 7లో 1. 50 ఎకరాలు, 1277/8 1.49 ఎకరాలు, 1285/1లో 2 ఎకరాలు ,1285/ 2లో2 ఎకరాలు, 1285/3 లో 2 ఎకరాలు ,1285/4లో రెండు ఎకరాలు, 1285/5 2.11 ఎకరాలు, 1286/1లో రెండు ఎక రాలు, 1286/2లో రెండు ఎకరాలు, 1286/ 3లో 2 ఎకరాలు ,1286/4 లో రెండు ఎకరాలు, 1286/5లో రెండు ఎక రాలు, 1286/6లో 1.36 ఎకరాలు, 1294/1లో 0. 65 ఎకరాలు1294/1లో 1.90 ఎకరాలు, 1294/ 3లో 1. 90 ఎకరాలు, 1294/4లో 1.30 ఎకరా లు, 1294/5లో 1.90 ఎకరాలు, 1294/6 1.91 ఎకరాలు, 1294/7లో 1.90ఎకరాలు, 1294/8లో 1.90 ఎకరాలు, 1295/1లో1.85 ఎకరాలు, 1295/2లో 0.42 ఎకరాలు,1295/3 లో 1.90 ఎకరాలు,1295/4లో నాలుగులో1.90 ఎకరాలు, 1295/ 5లో 1.90 ఎకరాలు 1295/6లో 1.90 ఎకరాలు, 1295/7లో 0.68 ఎకరాలు,1299/1లో 1.90 ఎకరాలు,1299/4లో 1.31 ఎక రాలు, 1300/ 1లో 2.83 ఎకరాలు, 1300/2లో 1.90 ఎకరాలు, 1300/3లో 5ఎకరాలు, 1301/1 లో 2.27 ఎకరాలు, 1301/2లో 1.65 ఎకరాలు ,1301/3లో 5 ఎకరాలు, ..మిగతా 2వ పేజీలో



However on field verification the ground status of the lands as follows:

| Sl. No | Sy.No. | Extent | Field status | Name of the enjoyer | Remarks |
|---|---|---|---|---|---|
| 1 | 1277-1 | 2.25 | Vacant | | As per the report submitted by the Mandal Revenue Inspector, Rajampet and Village Revenue Officer concerned, the lands in said survey Numbers have Erected stone poles by the family members of Sri Akepati Amarnath Reddy without any cultivation. |
| 2 | 1277-2 | 1.50 | Vacant | | |
| 3 | 1277-3 | 1.50 | Vacant | | |
| 4 | 1277-4 | 1.50 | Vacant | | |
| 5 | 1277-5 | 1.50 | Vacant | | |
| 6 | 1277-6 | 1.50 | Vacant | | |
| 7 | 1277-7 | 1.50 | Vacant | | |
| 8 | 1277-8 | 1.49 | Vacant | | |
| 9 | 1285-1 | 2.00 | Vacant | | |
| 10 | 1285-2 | 2.00 | Vacant | | |
| 11 | 1285-3 | 2.00 | Vacant | | |
| 12 | 1285-4 | 2.00 | Vacant | | |
| 13 | 1285-5 | 2.11 | Vacant | | |
| 14 | 1286-1 | 2.00 | Vacant | | |
| 15 | 1286-2 | 2.00 | Vacant | | |
| 16 | 1286-3 | 2.00 | Vacant | | |
| 17 | 1286-4 | 2.00 | Vacant | | |
| 18 | 1286-5 | 2.00 | Vacant | | |
| 19 | 1286-6 | 1.36 | Vacant | | |
| 20 | 1294-1 | 0.65 | Vacant | | |
| 21 | 1294-2 | 1.90 | Vacant | | |
| 22 | 1294-3 | 1.90 | Vacant | | |
| 23 | 1294-4 | 1.30 | Vacant | | |
| 24 | 1294-5 | 1.90 | Vacant | | |

ఆకేపాటి అమర్నారెడ్డి కుటుంబ సభ్యుల స్వాధీనంలో ఉన్నట్లు రెవెన్యూ అధికారులు పేర్కొన్న నివేదిక

# అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్

**డాలర్ల ఆశ చూపి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌కు కుచ్చుటోపీ**
**రూ.21 లక్షల మోసం**



**మదనపల్లె క్రైం, జూన్ 23 ప్రభాతవార్త.**
విదేశాల నుంచి భారీగా డాలర్లు పంపిస్తున్నామని ఆశచూపి సైబర్ మోసా నికి పాల్పడిన అంతర్రాష్ట్ర ముఠా గుట్టును అన్నమయ్య జిల్లా పోలీసులు రట్టు చేశారు. మంగళవారం మదనపల్లెలోని జి ల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. మదనపల్లె మండలం పప్పిరెడ్డిపల్లెకు చెందిన వడ్లూరి మోహన్ కుమార్ బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. మార్చి 22న అతనికి ఒక అంతర్జాతీయ నంబర్ నుంచి వాట్సాప్ కాల్ రాగా, అందులో మాట్లాడిన వ్యక్తి తన పేరు ఎడ్విన్ అని, అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో చిన్నపిల్లల వైద్యుడినని పరిచయం చేసుకు న్నాడు. వాట్సాప్ చాటింగ్ ద్వారా మోహన్ కుమార్‌తో పరిచయం పెంచుకున్న ఆ సైబర్ నేరగాడు, ఏప్రిల్ 4వ తేదీన తాను ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్నానని, తన వద్ద ఉన్న 2.5 లక్షల అమెరికన్ డాలర్లను కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారని నమ్మబలికాడు. వాటిని విడిపించుకోవడానికి క్లియరెన్స్ ఫీజు చెల్లించాలని, సహాయం చేస్తే ఆ డాలర్లు ఇస్తానని ఆశచూపాడు. అతని మాటలు నమ్మిన బాధితుడు ఏప్రిల్ 4 నుంచి 15వ తేదీ వరకు పలు దఫాలుగా నిందితులు సూచించిన వివిధ బ్యాంకు ఖాతాలకు ఆన్‌లైన్ ద్వారా మొత్తం రూ.21.37 లక్షలు ఆన్లైన్ ద్వారా చెల్లించాడు. తాను మోసపోయానని గ్రహించిన బాధితుడి తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన మదనపల్లె తాలూకా పోలీసులు, ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ బి. పావని పర్యవేక్షణలో సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేశా రు. తాలూకా సీఐ కె. కళా వెంకటరమణ, ఎస్ఐ రామకృష్ణారెడ్డి, సైబర్ సెల్ సిబ్బంది సంయుక్తంగా జరిపిన ఆపరేషన్‌లో మంగళవారం ఉదయం మదనపల్లెతిరుపతి ప్రధాన ..మిగతా 2వ పేజీలో

# తంబళ్ళపల్లె తెలుగుదేశం పార్టీకి దిక్కెవరు

## ఇన్‌చార్జ్ నాయకుడు లేక కార్యకర్తల్లో ఆందోళన

**మదనపల్లె, జూన్ 23 ప్రభాతవార్త :**
తంబళ్లపల్లె నియోజకవర్గంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీకి దిక్కెవరు అంటూ కార్యకర్తలు ప్రశ్నించుకొంటున్నారు. నియోజకవర్గానికి అధికారికంగా ఇన్‌చార్జ్ నాయకుడు లేకపోవడంతో కార్యకర్తలు తికమకపడుతున్నారు. 2014లో తంబళ్ళపల్లె ఎమ్మెల్యేగా జి.శంకర్‌యాదవ్ వ్యవహరించారు. అప్పటి నుంచి 2019వరకు ఇన్‌చార్జ్ నాయకునిగా ఉండేవారు. అయితే ఆయనపై కూడా రాజకీయ ఆరోపణలు రావడంతో ఆయనను పక్కనపెట్టి జయచంద్రారెడ్డికి 2024 సార్వత్రిక ఎన్నికల్లో టికెట్టు ఇవ్వడం జరి గింది. ఎన్నికల్లో ఓటమి చెందిన ఆయనకే పార్టీ ఇన్‌చార్జ్‌గా నియమించింది. అయితే అక్రమ మద్యం తయారీ కేసులో నిందితునిగా పేర్కొంటూ ఆరోపణలు ఎదుర్కోవడం, అతనిని ఎక్సైజ్ పోలీసులు నింది తునిగా చేర్చుతూ కేసు నమోదు చేయడం జరిగింది. దీంతో తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగింది. అప్పటి నుంచి నియోజకవర్గంలో పార్టీకి ఇన్‌చార్జ్ నాయకుడు కరువయ్యారు. మళ్లీ తెరపైకి మాజీ ఎమ్మెల్యే జి.శంకర్‌యాదవ్ నియోజకవర్గానికి ఇన్‌చార్జ్ నాయకునిగా వ్యవహరించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నా ఆయన ప్రయత్నాలు ఫలించలేదు. పలుమార్లు ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్‌ను కలిసేందుకు ప్రయత్నాలు చేసినా ఇంతవరకు ఫలిం చలేదంటూ ఆ వర్గపు నాయకులే చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ళు అవు తున్నా అన్నివిధాల వెనుకబడిన తంబళ్ళపల్లె నియోజకవర్గంలో ప్రభుత్వం తరపున ఇన్‌చార్జ్ నాయకుడు లేకపోవడంతో కార్యకర్తలతో పాటు గ్రామ, మండల స్థాయినాయకులు తీవ్ర ..మిగతా 2వ పేజీలో

# అధైర్య పడొద్దు.. నేనున్నా..

# న్యాయం కోసం పోరాటం చేద్దాం

**హామీల అమలుపై ప్రజల పక్షాన పోరాటం చేస్తామని వెల్లడి**
**వైసీపీ శ్రేణులకు మాజీ సీఎం వైఎస్ జగన్ భరోసా**



హెలిప్యాడ్ వద్ద సమస్యలు వింటున్న జగన్

**పులివెందుల, జూన్ 23, ప్రభాత వార్త :**
అధైర్య పడొద్దు.. నేనున్నాను.. న్యాయం కోసం పోరాటం చేద్దాం.. అన్ని గుర్తున్నాయి.. సమయం వచ్చినప్పుడు వడ్డీతో సహా చెల్లిద్దాం" అంటూ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యక ర్తలకు భరోసా ఇచ్చారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం పులివెందులకు చేరుకున్న ఆయన క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వ హించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి వైఎస్ జగన్‌ను కలిశారు. వారి సమస్యలను ఆయన ఓపికగా విని, యోగక్షేమాలను అడిగి తెలుసుకు న్నారు. రాబోయే రోజులు మంచిగా ఉంటాయని, ప్రజల సమ స్యల పరిష్కారానికి తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

**జననేతకు ఘన స్వాగతం**

బెంగళూరు నుంచి హెలికాప్టర్‌లో భాకరాపురం హెలి పాడ్‌కు చేరుకున్న వైఎస్ జగన్‌కు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే సుధ, ఎమ్మెల్సీలు రామసుబ్బారెడ్డి, రమేష్ యాదవ్, రామచంద్రారెడ్డి, కల్పలత రెడ్డి, మాజీ మంత్రి అంజాద్ భాష, మాజీ ఎమ్మెల్యే కోరుమట్ల శ్రీనివాసులు తదితరులు ఘన స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

**పేరుపేరునా పలకరించిన జగన్**

జిల్లా నలుమూలల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలను వైఎస్ జగన్ ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. పలువురు ..మిగతా 2వ పేజీలో

# రాయచోటికి ఎంజేపీ గురుకులం మంజూరు

**బీసీ విద్యార్థుల విద్యా ప్రగతికి మరో మైలురాయి**
**ప్రభుత్వ నిర్ణయంపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హర్షం**
**సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు**



**రాయచోటి, జూన్ 23: ప్రభాతవార్త**
బీసీ విద్యార్థులకు నాణ్యమైన, పోటీ ప్రపం చానికి అనుగుణమైన విద్యను అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయంలో భాగంగా 10 కొత్త మహాత్మా జ్యోతిబా ఫూలే గురుకుల పాఠశాలల ఏర్పా టుకు ఆమోదం తెలపడం హర్షణీయమని, అందులో అన్నమయ్య జిల్లా రాయచోటికి గు రుకుల పాఠశాల మంజూరు కావడం జిల్లాకు గర్వకారణమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మం త్రి మాట్లాడుతూ.గ్రామీణ మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్య మైన విద్యను చేరువ చేయాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోం దన్నారు. రాయచోటిలో గురుకుల పాఠశాల ఏర్పాటు ద్వారా జిల్లాలోని బీసీ విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు అందుబాటులోకి వస్తాయని, భవి ష్యత్ పోటీ ప్రపంచంలో వారు మరింత ముందుకు వెళ్లేందుకు ఇది బలమైన వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5 బాలుర, 5 బాలికల గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు, ప్రతి గురుకులానికి అవ సరమైన 37 పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వం నిర్ణయించడం విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తున్నదానికి నిదర్శనమన్నారు. ఈ విద్యా సంవత్స రం నుంచే గురుకులాల ప్రారంభం కావడం విద్యార్థులకు మరింత ప్రయోజ నకరమని తెలిపారు. రాయచోటికి ఎంజేపీ గురుకులం..మిగతా 2వ పేజీలో

## ఎమ్మెల్యే వరద చొరవతో ఆసుపత్రి పారిశుద్ధ్య

# కార్మికుల సమస్య పరిష్కారం



**ప్రొద్దుటూరు జూన్ 23 ప్రభాతవార్త**
జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు మూడు నెలల 20 రోజులుగా జీతాలు అందకపోవడంతో వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి చొరవతో కాంట్రాక్టర్ మూడు నెలల జీతాలు వారి ఖాతాలో వేయడంతో సమస్య పరిష్కారమైంది. ఈనెల 23 మంగళవారం పారిశుద్ధ్య కార్మికులకు మద్దతుగా నిలిచి నిరసన వ్యక్తం చేస్తానని ప్రకటించడంతో కాంట్రాక్టర్ సంస్థ స్పందించి బకాయి జీతాలను విడుదల చేసింది. జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న సుమారు 80 మంది పారిశుద్ధ్య కార్మికులకు సంబంధిత కాంట్రాక్టర్ జీతాల చెల్లింపులో నిర్లక్ష్యం వహించడమే కాకుండా, చెల్లించే వేతనాల్లో కోతలు విధిస్తున్నారని కార్మికులు ఆరోపిస్తూ మంగళ వారం ఉదయం ఆసుపత్రి ఆవరణలో ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి కార్మికులకు సంఘీభావం ప్రకటించి, అవసరమైతే తాను కూడా దీక్షలో పాల్గొంటానని వెల్లడించారు. ఎమ్మెల్యే మద్దతు ప్రకటించిన కొద్దిసేపటికే కార్తికేయ కంపెనీ యాజమాన్యం స్పందించి ఉదయం 10 గంటల లోపే పారిశుద్ధ్య కార్మికుల ఖాతాల్లో మూడు నెలల బకాయి జీతాలను జమ చేసింది. దీక్షా శిబిరం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి కార్మికుడికి నెలకు రూ.13,960 వేతనం చెల్లించాల్సి ఉండగా, ప్రస్తుతం రూ.11,800 మాత్రమే అందుతున్నాయని తెలిపారు. మిగిలిన బకాయి మొత్తాన్ని కూడా ఈ నెలాఖరులోగా కార్మికులకు అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పూర్తి స్థాయిలో రూ.13,960 వేతనం చెల్లించే వరకు సంబంధిత స్కోర్ షీట్లను సమర్పించవద్దని మెడికల్ సూపరింటెండెంట్‌కు సూచించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించే పారిశుద్ధ్య కార్మికులు తమ కుటుంబాల పోషణ కోసం ఇబ్బందులు పడటం బాధాకరమని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే నా లక్ష్యం అని ఏ సమస్య వచ్చినా ప్రజలు నా వద్దకు తీసుకొస్తే పరిష్కారం కోసం కృషి చేస్తాను" అని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి అన్నారు.

# ఇండోర్ స్టేడియంలో అక్రమ ఆటలు..!

**కోచింగ్.. మెయింటెనెన్స్ పేరుతో వసూళ్ళు**
**చీటిల పేరుతో కూలీలకు చుక్కలు**
**నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఇండోర్ స్టేడియం ఇంచార్జి దాస్**
**సమగ్ర విచారణకు డిమాండ్**




వైయస్సార్ ఇండోర్ స్టేడియం

**పులివెందుల, జూన్ 23, ప్రభాత వార్త :**
క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ క్రీడా మైదానంలోని ఇండోర్ స్టేడియం వివాదాల కేంద్రంగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్టేడియం ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న దాస్‌పై పలువురు క్రీడాకారులు,వారి తల్లిదండ్రులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. కోచింగ్, నిర్వహణ పేరుతో అదనపు మొత్తాలు వసూలు చేస్తున్నారని, ప్రభుత్వ నిధుల వినియోగంలో పారదర్శకత లేదని ఆరోపిస్తున్నారు.

**మెయింటెనెన్స్‌కోచింగ్ పేరుతో అక్రమ వసూలు?**

క్రీడా శిక్షణ కోసం వచ్చే పిల్లల తల్లిదండ్రుల నుంచి ఒక్కొక్కరి వద్ద నెలకు రూ.500 మెయింటెనెన్స్ తీసుకోవాల్సి ఉంది. దీనికి తోడు కోచింగ్ ఫీజు పేరుతో మరో రూ.1000 వరకు వసూలు చేస్తున్నారని పలువురు తల్లిదండ్రులు చెబుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా జీతం పొందుతున్నప్పటికీ అదనపు రుసుములు ఎందుకు వసూలు చేస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నాకు ఇన్చార్జిగా మాత్రమే జీతం వస్తోంది కోచింగ్ కు రాలేదు నాకు రెండు జీతాలు కావాల్సిందేనని ప్రభుత్వం ఉన్నప్పుడు తల్లిదండ్రుల నుంచి కోచింగ్ జీతము తీసుకుంటున్నానని తల్లిదండ్రులను బుకాయిస్తున్నారు.

**హాజరు నమోదులోనూ అనుమానాలు**

పిల్లల హాజరు రిజిస్టర్లలో తక్కువగా చూపించి లెక్కల్లో తేడాలు చూపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. స్టేడియం నిర్వహణకు సంబంధించిన ఖర్చులు, సిబ్బంది వివరాలపై కూడా స్పష్టత ఇవ్వాలని క్రీడాభిమానులు కోరుతున్నారు.

**సామగ్రి సరఫరాలోనూ ఆరోపణలు..**

క్రీడాకారుల అవసరాల పేరుతో తల్లిదండ్రుల నుంచి బ్యారెల్స్ రూపంలో డబ్బులు తీసుకుంటున్నారని, నాణ్యత లేని సామగ్రిని అందిస్తూ మిగిలిన మొత్తాన్ని సొంతానికి ఉపయోగించు కుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై అధికారులు తనిఖీలు చేయాలని పలువురు కోరుతున్నారు.

**అర్హతలపై ప్రశ్నలు ?..**

కోచ్‌గా విధులు నిర్వహిస్తున్న దాస్‌కు అవసరమైన శిక్షణ అర్హతలు ఉన్నాయా అనే అంశంపైనా అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. జాతీయ స్థాయి క్రీడా శిక్షణ ..మిగతా 2వ పేజీలో

# జలవనరుల పెంపుకు కార్యచరణ చేపట్టాలి

**వర్షపునీటిని ఒడిసి పట్టి భూగర్భజలాలను పెంచాలి : జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్**



**మదనపల్లె, జూన్ 23 ప్రభాతవార్త:**
జిల్లాలో జల వనరుల పెంపుకు సమగ్ర కార్యాచరణ చేపట్టి వర్షపు నీటి ప్రతి బొట్టును వడిసిపట్టి భూగర్భజలాలు పెంచాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. మంగళవారం మదనపల్లె కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో జిల్లాలోని అన్ని నియోజకవ ర్గాలకు చెందిన ప్రత్యేక అధికారులు, డ్వామా, ఇరిగేషన్, సాగునీటి శాఖ ఏఈలు, ఏపీడిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అధికారులు క్షేత్రస్థా యిలో చేపట్టాల్సిన పనులను అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జూన్ నెల చివరి వారానికి చేరుకొన్నప్పటికి జిల్లాలో సాధారణ వర్షపాతంతో పోల్చితే సుమారు 52శాతం తక్కు వ వర్షపాతం నమోదైందన్నారు. ఇదే పరిస్తితి కొనసాగితే తాగు, సాగునీటిసమస్యలు తీవ్రంగా మారే అవ కాశం ఉందన్నారు. రాబోయే రోజుల్లో వర్షాలు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున చెరువుల, జలవ నరులు, భూగర్భజలాల పునరుద్దరణకు సంబంధించి పనులను వెంటనే పూర్తి ..మిగతా 2వ పేజీలో

# అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్

మొదటి పేజీ తరువాయి



రహదారిలోని తట్టివారి పల్లె క్రాస్ వద్ద శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం సమీపంలో ఈ కేసులో ప్రధాన నిందితులైన అస్సాం, త్రిపుర రాష్ట్రాలకు చెందిన సురజిత్ చేతియా, అహోట్లియన్ క్రైపెంగ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న వీరి వద్ద నుంచి రూ.2 లక్షల నగదు, 3 సెల్ ఫోన్లు, వివిధ బ్యాంకులకు చెందిన 57 పాస్ బుక్కులు, 35 ఏటీఎం కార్డులు, 49 చెక్ బుక్కులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన వారిని త్వరలోనే అరెస్ట్ చేస్తామని ఎస్పీ తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ క్లిష్టమైన కేసును చాకచక్యంగా ఛేదించిన పోలీస్ అధికారులను, సైబర్ సెల్ సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. కష్టపడకుండానే సులభంగా డబ్బు వస్తుందంటే అందులో కచ్చితంగా మోసం దాగి ఉందని ప్రజలు గ్రహించాలన్నారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే అంతర్జాతీయ వాట్సాప్ కాల్స్, విదేశీ బహుమతులు, డాలర్ల పేరుతో వచ్చే మెసేజ్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని, అత్యాశకు పోతే ఉన్న డబ్బును సైబర్ నేరగాళ్లు దోచేస్తారని హెచ్చరించారు. ఏమాత్రం అనుమానం వచ్చినా లేదా సైబర్ నేరగాళ్ల వలలో పడి మోసపోయినా బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీలు పంచుకోవడం ఆపేసి తక్షణమే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు గానీ, సమీపంలోని పోలీసులకు గానీ ఫిర్యాదు చేయాలన్నారు.

## తంబళ్ళపల్లె తెలుగుదేశం పార్టీకి దిక్కెవరు

మొదటి పేజీ తరువాయి

ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు కూడా ఎవరి కంట్రోల్‌లో లేకపోవడంతో వారు కూడా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు చెబుతున్నారు. పార్టీ అధిష్టానం నాయకులు ఏ కార్యక్రమం నిర్వహించినా తంబళ్లపల్లె నియోజకవర్గంలో కార్యకర్తలు రెండు గ్రూపులుగా ఏర్పడి నినాదాలు చేసుకోవడం జరుగుతోంది. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి కూడా తంబళ్లపల్లె నియోజకవర్గం వైపు కన్నెత్తి చూడకపోవడంతో పార్టీలోని కార్యకర్తలు నిరుత్సాహానికి గురవుతున్నారు. ఇక బిజెపి, జనసేన పార్టీ నాయకులు వారి వారి కార్యక్రమాలు నేరుగా నిర్వహించుకోవడం జరుగుతోంది. జనసేన పార్టీ నాయకులు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. తెలుగుదేశం పార్టీకే ఇన్‌చార్జ్ నాయకుడు లేకపోవడంతో కార్యకర్తలు ఎవరివైపు వెళ్ళాలోనంటూ సందిగ్ధంలో ఉంటున్నారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తంబళ్ళపల్లె నియోజకవర్గానికి అధిష్టానం చొరవ చూపి వెంటనే ఇన్‌చార్జ్ నాయకున్ని నియమించాలని పలువురు కోరుతున్నారు.

## రైతుల పంటలకు యూరియా కొరత లేదు

### వ్యవసాయ శాఖ అధికారి రమేష్ రెడ్డి



**సిద్ధవటం, జూన్ 23, ప్రభాతవార్త**

రైతుల పంటలకు సరిపడా యూరియా పంపిణీ చేస్తున్నామని యూరియా కొలత లేకుండా రైతుల పంటలకు సరిపడే యూరియా పంపిణీ చేపడుతున్నామని మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ రెడ్డి తెలిపారు మండలంలోని టక్కోలి రైతు సేవ కేంద్రంలో ఆయన మంగళవారం మాట్లాడుతూ లింగంపల్లి, కడ పాయపల్లె, కాజిపల్లి, దేగన వాండ్లపల్లి గ్రామాల రైతులకు 440 యూరియా బస్తాలు దిగుమతి అయ్యాయని రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పుస్తకం తీసుకొని వస్తే యూరియా మంజూరు చేస్తామని తెలిపారు రైతుల పంటలకు సరిపడా యూరియా పంపిణీ చేస్తామని యూరియా కొరత లేదని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కూటమినేత నిమ్మకాయల జగన్మోహన్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## కంచె కూడా పీకలేకపోయారు !!

మొదటి పేజీ తరువాయి



1301/4లో 0.62 ఎకరాలు, 1302/1లో 4.40 ఎకరాలు, 1302/2 లో 5 ఎకరాలు, 1302/3 లో 0.44 ఎకరాలు ,1302/4లో 0.82 ఎకరాలు, 1302/5లో 0.08 ఎకరాలు, 1303/1 లో 5 ఎకరాలు, 1303/2లో 4.55 ఎకరాలు ఆక్రమించి ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు స్టోన్ పోల్స్ నాటి స్వాధీనం చేసుకుని ఉన్నారని ఎలాంటి వ్యవసాయం చేయలేదని పేర్కొన్నారు. 1304/1లో 5 ఎకరాలు( నిమ్మ, అరటి), 1304/2 లో 5 ఎకరాలు(నిమ్మ ,అరటి) 1304/3 లో 3 ఎకరాలు (నిమ్మ, అరటి) ఆక్రమణలో ఉన్నట్లు నివేదికలో పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్కు గత ఏడాది డిసెంబర్ 1న రాజంపేట సబ్ కలెక్టర్ ద్వారా నివేదిక వెళ్ళింది. డిసెంబర్ 30న జిల్లాల పునర్ వ్యవస్థలో భాగంగా రాజంపేట మండలం కడప జిల్లాలోకి చేరింది. అన్నమయ్య జిల్లా కలెక్టర్ నుంచి కడప జిల్లా కలెక్టర్కు నివేదిక ఇటీవల చేరినట్టు సమాచారం. ఆకేపాడులో వందల ఎకరాల భూముల ఆక్రమణ పై ఏప్రిల్ ఒకటిన ఒంటిమిట్ట సీతారాముల కళ్యాణి విచ్చేసిన సీఎం చంద్రబాబుకు మరుసటి రోజు స్థానిక టీటీడీ అతిథి గృహంలో పార్టీ నాయకులు ఫిర్యాదు కూడా చేశారు. అయినా కూడా వందల ఎకరాల భూ ఆక్రమణలపై రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోకుంటే ఏమనుకోవాలి?

## కిషోర్ వికాసంతో బాలికల భవిష్యత్తుకు పునాది

### ఎస్సై శివకుమార్



**రామాపురం జూన్ 23 ప్రభాతవార్త :**

కిషోర్ వికాసం కార్యక్రమం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాలికలకు మంచి భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నారని రామాపురం ఎస్ఐ శివకుమార్. అన్నారు. మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో మంగళవారం కిషోర్ వికాసం వేసవి సెలవుల శిక్షణ తరగతులు కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ కిషోర్ బాలికలు మంచి పోషకాహారం తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, వారియొక్క ఆత్మ రక్షణ గురించి,బాల్యవివాహాల వలన కలిగే దుష్ప్రభావాల గురించి తెలియజేశారు. కౌమర దశలో బాలికలకు ఎదురయ్యే శరీరక మానసిక సామాజిక సమస్యలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత పరిస్థితుల్లో బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలు వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు చదువుల్లో మెలకువలు నియమాలపై సమగ్ర వివరించారు. అనంతరం సూపర్వైజర్ అరుణకుమారి మాట్లాడుతూ బాలికల సంరక్షణ కోసం అమల్లో ఉన్న చట్టాలను తెలియజేశారు కిషోర్ బాలికల పట్ల స్నేహపూరితమయంగా మెలుగుతూ వారిలో ఏర్పడే శారీరక మానసిక మార్పులను తెలియజేయాలని తల్లిదండ్రులకు ఆమె తెలియజేశారు. ఈకార్యక్రమంలో కస్తూరిబా బాలికల ప్రిన్సిపాల్ పద్మావతి. విద్యార్థినిలు. అంగన్వాడి కార్యకర్తలు కిషోరీ బాలికలు తల్లులు గ్రామ ప్రజలు ఇతరులు పాల్గొన్నారు.

# టౌన్‌బ్యాంకు అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తాం

### బ్యాంకుపై అసత్యఆరోపణలు చేస్తే సహించం: ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్

**మదనపల్లె, జూన్ 23 ప్రభాతవార్త:**

కో-ఆపరేటీవ్ టౌన్‌బ్యాంకు అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తామంటూ బ్యాంకు ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్ తెలిపారు. మంగళవారం బ్యాంకు ఆవరణంలో డైరెక్టర్లతో కలసి ఛైర్మెన్ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రెండు రోజుల క్రితం రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్‌లు తాను టౌన్‌బ్యాంకు శతజయంతి ఉత్సవాలు జరిగినపుడు కోటి రుపాయలు దుర్వినియోగం చేశానని, కళ్యాణ మండపం అద్దె పేరుతో రూ.10లక్షలు అద్దె తీసుకొన్నానని ఆరోపించడం జరిగిందని చెప్పారు. ఇందులో ఏమాత్రం వాస్తవం లేదని తెలిపారు. బ్యాంకు అభివృద్దిని చూసి ఓర్వలేకనే అసత్యఆరోపణలు చేస్తున్నారన్నారు. తాను ఛైర్మెన్ అయ్యే ముందు రూ.21కోట్లు డిపాజిట్లు ఉండగా ప్రసుత్తం రూ.106 కోట్లకు డిపాజిట్లు చేరిందన్నారు. బ్యాంకు డబ్బులు తినే స్థాయికి తాను దిగజారలేదన్నారు. శతజయంతి ఉత్సవాలు అప్పుడు రూ.26లక్షలు ఖర్చు చేశాం, కళ్యాణ మండపంకు మూడురోజులకు అద్దె రూ.3.60లక్షలు చెల్లించడం జరిగిందన్నారు. వైకాపా నాయకులు కోటిరుపాయలు దుర్వినియోగం చేశారని, కళ్యాణ మండపంకు రూ.10లక్షలు తీసుకొన్నారని



సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్మెన్

చెప్పడం జరిగిందన్నారు. ఇది నిరూపిస్తే తాను ఛైర్మెన్ పదవిని వదిలివేస్తా, నిరూపించలేకపోతే రాజకీయాల నుంచి నిస్సార్‌అహ్మద్ తప్పుకోవాలని సవాల్ విసిరారు. తనపై బురద చల్లేందుకే అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. టౌన్‌బ్యాంకు దినదినాభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఈ సమావేశంలో టౌన్‌బ్యాంకు వైస్‌ఛైర్మెన్ భాస్కర్‌కుమార్, డైరెక్టర్లు దేవేంద్రకుమార్, రవికాంత్, ఆకుల క్రిష్ణమూర్తి, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు చిన్నారులకు ఎంత అవసరం




**కడప ,జూన్ 23, ప్రభాతవార్త:**

ప్రతి తల్లిదండ్రులు తమ పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల చిన్నారుల వారికి పోలియో చుక్కలు వేయించాలని జిల్లా పెన్షనర్ ల సంఘం అధ్యక్షులు రామ్మూర్తి నాయుడు. ప్రధాన కార్యదర్శి నాగ మునిరెడ్డిలు అన్నారు. జూన్ 28 ఆదివారం జరిగే చిన్నారులకు పల్స్ పోలియో ప్రచార అవగాహన కరపత్రాలను వారు కార్యాలయం నందు విడుదల చేయడం జరిగినది. రాయల్ రషీద్ సంస్థ తరఫున ఇలాంటి ప్రచారం నిర్వహిస్తున్న అధ్యక్షులు రాయల్ అబ్దుల్ షేక్ కరీముల్లాకు అభినందనలు తెలిపారు. 28 ఆదివారమున పల్స్ పోలియో కార్యక్రమం జరిగే సెంటర్ల వద్ద గాని తమ ఇంటి వద్దనే వచ్చే ఆశ వర్కర్ల ద్వారా మీ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పెన్షనర్ల సంఘం నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 108 వాహనంలో మహిళ డెలివరీ తల్లి బిడ్డ క్షేమం



**రామాపురం జూన్ 23 ప్రభాతవార్త :**

మండలంలోని సరస్వతి పల్లి పంచాయతీ హరిజనవాడకు చెందిన వి హరిత. మంగళవారం 108 వాహనంలో ఆడబిడ్డకు జన్మనిచ్చినట్లు 108 వాహనం సిబ్బంది తెలిపారు. వివరాలు లోకి వెళ్ళితే ఈమె మొదటి కానుపు బాలునికి జన్మను ఇచ్చిందని రెండవ కానుక కోసం 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి వెళుతుండగా బండపల్లి సమీపానికి వెళ్ళగానే వాహనంలోనే డెలివరీ ఆడబిడ్డకు జన్మనిచ్చిందని వారు తెలిపారు తల్లి బిడ్డను క్షేమంగా ఉన్నారని వారిని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించినట్లు వారు తెలిపారు.

## కురబలు నూతన కమిటీ పరిచయ కార్యక్రమం



**పీలేరు జూన్ 23 ప్రభాతవార్త:**

కురబలు ఆర్థిక, రాజకీయ, సామాజిక చైతన్యం పొందాలని ఆ సంఘం నాయకులు యర్రయ్య, సురేష్, కృష్ణమూర్తి, రమణ అన్నారు. మంగళవారం స్థానిక టీటీడీ కల్యాణమండపంలో కురబకులస్తుల ఆత్మీయ సమ్మేళనం, నూతన కమిటీ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ కురబలు అందరూ ఐక్యంగా మెలగాలని కోరారు. పీలేరులో కురబ కులస్తుల ఆరాధ్యులైన కనకదాసు విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. కురబల అభివృద్ధి కమిటీ తోడ్పాటు నందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కురబ సంఘం నాయకులు ప్రసాద్, సరేంద్ర, వెంకటయ్య, బాలకృష్ణ, జనార్ధన, వెంకటరమణ, టి. వెంకటరమణ, వినాయక, రమణ, శ్రీరాములు, రామదాసు, చిట్టిబాబు, వీరప్ప, శ్రీనివాసులు, నాగరాజ, ఆనంద్, రెడ్డికుమార్, ప్రసాద్, రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్ పట్ల మైనారిటీలు అప్రమత్తంగా ఉండాలి

### ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి



**వాల్మీకిపురం, జూన్ 23 ప్రభాతవార్త**

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ప్రక్రియ పట్ల మైనారిటీలు అప్రమత్తంగా ఉండాలని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అన్నారు. మంగళవారం పీలేరు నియోజకవర్గ మైనారిటీ నాయకులు ఆయనను తిరుపతిలోని స్వగృహంలో కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భం గా ఎంపీ మాట్లాడుతూ సర్ ప్రక్రియ ఎంతో కీలకమైనదని, మైనారిటీ సామాజిక వర్గ ప్రజలను చైతన్యపరచి ఏ ఒక్క ఓటు కోల్పోకుండా జాగ్రత్తతో వ్యవహరించాలన్నారు. సర్ ప్రక్రియలో దేశంలోని పలు రాష్ట్రాల్లో మైనారిటీల ఓట్లే అత్యధికంగా తొలగించబడ్డాయని, సర్ ప్రక్రియ పట్ల మైనారిటీలలో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, మైనారిటీ నాయకులు ఇష్తియాఖ్ అహ్మద్, అబిద్, కాలేషా, సమీ. తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి



**రామాపురం జూన్ 23 ప్రభాతవార్త:**

ప్రస్తుత సీజన్లో గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా అధికారులు వెంటనే పరిష్కరించాలని మండల అధ్యక్షురాలు గడికోట విజయలక్ష్మి తెలిపారు. స్థానిక ఎంపీడీవో సభ భవనంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం గ్రామాలలో నీటి సమస్య ఉన్నచోట సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం వ్యవసాయ అధికారిని నాగమణి మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే 770 క్వింటాలు వేరుశనగ విత్తనకాయలు మంజూరు అయ్యాయని వాటిని రైతులకు పంపిణీ చేస్తున్నామన్నారు.అలాగే రైతులకు అవసరమైన యూరియా సచివాలయాల్లో అందుబాటులో ఉందని అవసరమైన రైతులు వాటిని తీసుకువెళ్లొచ్చని చెప్పారు. అనంతరం విద్యానగర్ శాఖ అధికారిని నాగమణి మాట్లాడుతూ రైతుల పొలాల్లో పండ్ల తోటలు పెంచుకునే రైతులకు ప్రభుత్వం మొక్కలను పంపిణీ చేస్తారన్నారు.అనంతరం పశువైద్యాధికారి మాట్లాడుతూ గ్రామాల్లో పశువులకు మేకలకు వ్యాధులు వ్యాపిస్తాయని త్వరగా రైతులు దాని గమనించి సంబంధిత పశువైద్యశాలకు వెళ్లి అధికారులను సంప్రదించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## న్యాయం కోసం పోరాటం చేద్దాం

మొదటి పేజీ తరువాయి



మాజీ సీఎం కి సమస్యలు వివరిస్తున్న లింగాల మండల నాయకులు బాబురెడ్డి

తమ వ్యక్తిగత, స్థానిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు సరైన వైద్య సేవలు అందడం లేదని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించు కోవడం ఇబ్బందిగా మారిందని పలువురు తెలిపారు. దీనిపై స్పందించిన జగన్ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని తెలిపారు.

**పార్టీ బలోపేతానికి సూచనలు**

ప్రభుత్వ హామీల అమలు కోసం న్యాయపరంగా, ప్రజా ఉద్యమాల ద్వారా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని వైఎస్ జగన్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, స్థానిక సమస్యల పరిష్కారంలో నాయకులు ముందుండాలని ముఖ్య నాయకులకు సూచించారు.

# గురుకులం మంజూరు

మొదటి పేజీ తరువాయి

మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత గారికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.బీసీ విద్యార్థుల విద్యాభివృద్ధి, సామాజిక సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు భవిష్యత్తులో మరింత ఫలితాలు ఇస్తాయని మంత్రి ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

## కార్యచరణ చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి

చేయాలన్నారు. మంజూరైన పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ట్యాంకు టు ట్యాంకు కనెక్టవిటి అభివృద్ధికి కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. చెరువులు, కుంటలు, రిజర్వాయర్లు నిలుపుదలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వాటర్‌షెడ్, సోర్స్‌కనెక్షన్లు, క్రాస్ కనెక్షన్లల మ్యాప్‌లను పరిశీలించి వెంటనే అవసరమైన పనులను చేపట్టాలన్నారు. జిల్లాలో తాగునీటి అవసరాలు, భూగర్భ జలాలు పెంపు సాగునీటి భద్రతాదృష్ట్యా ప్రతి అధికారి బాధ్యతగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ, డిఆర్ఓ చంద్రశేఖర్‌రెడ్డి, సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణి, ఆర్డీఓ శ్రీనివాస్, పీడి వెంకటరత్నం, జిల్లా జేడి శివనారాయణ, రిటైర్డు ఇరిగేషన్ ఎస్ఈ వెంకటరామయ్య, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇండోర్ స్టేడియంలో అక్రమ ఆటలు..!

మొదటి పేజీ తరువాయి




ఇండోర్ స్టేడియం ఇంచార్జ్ దాస్. చీటి డబ్బుల విషయంలో బాధితులకు రాయించిన అగ్రిమెంట్, క్రీడాకారులతో నిండిన స్టేడియం

సంస్థల నుంచి అవసరమైన ధ్రువపత్రాలు లేకుండానే కోచింగ్ బాధ్యతలు ఎలా అప్పగించారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**ప్రత్యేక శిక్షణ పేరుతో అదనపు వసూళ్లు?..**

తమ పిల్లలకు మెరుగైన శిక్షణ ఇప్పిస్తామని కొందరు తల్లిదండ్రులకు నమ్మబలికి ప్రత్యేక శిక్షణ పేరుతో అదనపు మొత్తాలు తీసుకుంటున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

**చీటీల వ్యవహారంలోనూ ఆరోపణలు**

ఇండోర్ స్టేడియం వ్యవహారాలతో పాటు పట్టణంలో చీటీల పేరుతో ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. చీటీలు పూర్తయిన తర్వాత డబ్బులు తిరిగి చెల్లించకుండా బాధితులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని కొందరు బాధితులు ఆరోపిస్తున్నారు. బాధితులు అందరూ కూడా దిన కూలీలు అవ్వడం కొసమెరుపు. స్టేషన్ నందు పిర్యాదులు అందడంతో స్టేషన్ అధికారులు మందలించడంతో డబ్బుకు కట్టడానికి ఒప్పుకొని కొంచెం చెల్లించి అగ్రిమెంట్లు రాయించి అప్పుడు కేసులు తప్పించుకుని తర్వాత పిర్యాదు దారులకు డబ్బులు ఇవ్వకుండా చుక్కలు చూపిస్తున్నాడు వాపోతున్నారు.

**అధికారుల పర్యవేక్షణపై విమర్శలు..**

ఇన్ని ఆరోపణలు ఉన్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని క్రీడాకారులు, తల్లిదండ్రులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వ్యవహారంపై ఉన్నతాధికారులు స్వతంత్ర అధికారులతో విచారణ జరిపి వాస్తవాలు బయటపెట్టాలని కోరుతున్నారు.ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న క్రీడా అభివృద్ధి కార్యక్రమాలకు ఇలాంటి ఆరోపణలు మచ్చగా మారకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని క్రీడాభిమా నులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**నిబంధన మేరకే ఫీజులు వసూలు చేస్తున్న : ఇండోర్ స్టేడియం ఇంచార్జ్ వివరణ..**

ఇండోర్ స్టేడియంలో నేను ఎటువంటి అక్రమాలకు పాల్పడలేదని నిబంధనల మేరకే విద్యార్థుల నుంచి ఫీజులు రాబడుతున్నానని నాకు కేవలం ఇన్చార్జి జీతం మాత్రం వస్తోంది అని గతంలో కూడా కోచ్ జీతం పిల్లలతో రాబట్టే ఇచ్చే వారని అలానే ప్రస్తుతం కూడా పిల్లల ఫీజ్ తోనే తీసుకుంటున్నా అని నేను ఎటువంటి అక్రమాలకు పాల్పడలేదని స్టేడియం నందు సిబ్బంది కొరత ఉందని పై అధికారులకు ఇప్పటికే పలు దఫాలు అర్జీలు పెట్టానని కానీ ఫలితం లేదని ఇంచార్జి వివరణ ఇచ్చారు.

## ఆర్టీసి డిపో ఎదుట ఉద్యోగులు ధర్నా



ధర్నాచేస్తున్న దృశ్యం

**మదనపల్లె, జూన్ 23 ప్రభాతవార్త:**

సమస్యలు పరిష్కరించాలంటూ ఆర్టీసి ఉద్యోగులు మంగళవారం డిపో ఎదుట ధర్నా, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు వినోద్‌కుమార్, సాంబశివారెడ్డి, వివి.రమణ, చలపతి, మునిక్రిష్ణ, భయ్యారెడ్డిలు మాట్లాడుతూ ఆర్టీసిలో ఖాళీగా ఉన్న 15వేల పోస్టులను వెంటనే భర్తీ చేసి ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ బస్సులను ఏపిఎస్ఆర్టీసి ద్వారా ప్రభుత్వం నిర్వహించాలన్నారు. శ్రీశక్తి బస్సుల రద్దీని తట్టుకోవడానికి అత్యవసరంగా 4వేల డీజల్ బస్సులను కొనాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డిఏలు వేయర్స్‌తో సహా ఇవ్వాలన్నారు. పిఆర్‌సి కమీషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. 0 టికెట్టు విధానం అమలు చేయాలన్నారు. 2022 పిఆర్‌సి బకాయిలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్, బావాజాన్, శారద, దేవి, ఎస్‌కె.రెడ్డి, సి.ఎ.బాబు, పెద్దసంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## సిటిఎం రోడ్డు మాస్టర్‌ప్లాన్ ప్రకారమే నిర్మించాలి

### సిపిఐ నాయకులు డిమాండ్



**మదనపల్లె, జూన్ 23 ప్రభాతవార్త:**

పట్టణంలో ప్రధానమైన సిటిఎం రోడ్డును మాస్టర్ ప్లాన్ ప్రకారమే వెడల్పుచేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం సిటిఎం రోడ్డులో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి క్రిష్ణప్ప, నియోజకవర్గ కార్యదర్శి మురళి మాట్లాడుతూ టౌన్‌బ్యాంకు నుంచి సిటిఎం రోడ్డు పొడవునా ఉన్న చింతమానులను రోడ్డు వెడల్పు పేరుతో తొలగించడం జరిగిందన్నారు. చెట్లు తొలగించి ఏడాది అవుతున్నా ఇంతవరకు రోడ్లు ప్యాచ్‌వర్కు కూడా చేయలేదన్నారు. రోడ్లు మాస్టర్‌ప్లాన్ నిబంధనల ప్రకారం 60అడుగుల విస్తీర్ణం చేయాలని తెలిపారు. రోడ్డు వెడల్పుకు మంత్రి రూ.3కోట్లు బడ్జెట్ కేటాయించామని ఇటీవల ప్రకటించడం జరిగిందన్నారు. ఇంతవరకు రోడ్డుపనులు చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే స్పందించి రోడ్డును మాస్టర్‌ప్లాన్ ప్రకారం పనులు చేపట్టాలని డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు నరేష్, దేవా, తిరుమల, రెడ్డిశేఖర్, మాదవ్, విజయ్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## స్టాఫ్ నర్స్ పోస్ట్‌కు తాత్కాలిక ప్రాతిపదికన దరఖాస్తులు ఆహ్వానం



ప్రిన్సిపాల్ చెన్నకేశవులు

**పీలేరు జూన్ 23 ప్రభాతవార్త:**

నియోజకవర్గంలోని కె.వి.పల్లి మండలం గ్యారంపల్లి ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాలలో స్టాఫ్ నర్స్ పోస్ట్ ఖాళీగా ఉన్నది. సంబంధిత ట్రైనింగ్ సర్టిఫికెట్ కలిగి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చును. గౌరవ వేతనం నెలకు రూ.12900 ఇవ్వబడును. మేల్ (పురుషులు) స్టాఫ్ నర్స్‌కు మరియు ఎక్కువ అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడునని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. చెన్నకేశవులు ఒక ప్రకటనలో కోరారు. దరఖాస్తులను జూన్ 27వ తేదీ లోగా కళాశాల ఆఫీసు నందు సమర్పించవలెను. ఏవైనా సందేహాల నివృత్తి కొరకు ఫోన్ నెంబర్ 871 2625076ను సంప్రదించవచ్చును.

## ఎస్ఐఆర్ ఫారాల స్వీకరణ, పంపిణీ



**సంబేపల్లి, జూన్ 23, ప్రభాతవార్త :**

సంబేపల్లె మండలందుద్యాల గ్రామంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ గంగిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం పర్యవేక్షించారు. బిఎల్ఓ గిరిధర్ రెడ్డి వారం క్రితం పంపిణీ చేసిన ఎస్ఐఆర్ ఫారాలను మంగళవారం బిఎల్ఓతో కలిసి ఇంటింటికి వెళ్లి స్వీకరించారు. ఇప్పటివరకు ఫారాలు అందని అర్హులైన ఓటర్లకు కొత్తగా ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేసి, వాటిని పూర్తి చేసి నిర్ణీత గడువులోగా అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా పూజారివాండ్లపల్లి, ఈడిగపల్లి, పిచ్చికుంటివాళ్లపల్లి, బైనేని హరిజనవాడ, ఓదేటివాండ్లపల్లి, వడ్డీవాండ్లపల్లి గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించి, ఎన్నికల జాబితాలో అవసరమైన సవరణలు, కొత్త ఓటర్ల నమోదు, అనర్హుల పేర్ల తొలగింపుపై ప్రజలకు అవగాహన కల్పించారు, ప్రతి అర్హుడైన ఓటరు ఎన్నికల జాబితాలో ఉండేలా, ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీదేవి. చిన్నప్ప, బ్రహ్మానందరెడ్డి, సూర్య రెడ్డి, రామచంద్ర, సాంబయ్య, సంజీవ, రామనాథ రెడ్డి, కిట్టయ్య శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వేరు శెనగ విత్తన కాయలను పంపిణి

### మాజీ డీసీసీబీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి



**లక్కిరెడ్డిపల్లి, జూన్ 22 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కుర్నూతల రైతు సేవా కేంద్రం నందు రైతులకు సబ్సిడీ వేరుశెనగ విత్తన కాయలను స్థానిక టిడిపి నాయకుల, అగ్రికల్చర్ అసిస్టెంట్ తో కలసి మాజీ డీసీసీబీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలిరెడ్డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ అన్నదాతలకు పెట్టుబడి భారం తగ్గించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రాయితీ పైన నాణ్యమైన విత్తనాలను అందిస్తుందని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ వెంకటరమణ, గంగాల శ్రీనివాసులు,వైస్ వెంకటరమణ, ఓబుల్ రెడ్డి , కుదుముల వెంకటరెడ్డి, జొన్న శ్రీనివాసులు, నాగ శివయ్య, రామచంద్ర,పిడతల భాస్కర్,నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఆరిఫ్, హాస్పిటల్ కమిటీ సభ్యులు వెంకటరామరాజు, టిడిపి సీనియర్ నాయకులు బడుగు వాసు,మాజీ సర్పంచ్ వెంకటరమణ,మాజీ ఎంపీటీసీ రాజేంద్ర రెడ్డి, టైలర్, వైస్ వెంకటరమణ, చిర్ల సుధాకర్ యాదవ్ , గురుమూర్తి, మాజీ డీలర్లు వెంకటేష్, రామయ్య,బడుగు జగన్, నాగశివయ్య, మల్లికార్జున, రాజ,సుబ్బారెడ్డి,సురేంద్ర,రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల చొరవతో మంచినీటి సమస్య పరిష్కారం



**కలికిరి, జూన్ 23, ప్రభాతవార్త:**

మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ మెయిన్ రోడ్డులో ఎట్టకేలకు అధికారుల చొరవతో మంచినీటి సమస్య పరిష్కారం అయ్యింది. రక్షిత మంచినీటి బోరు మరమ్మతులకు గురైంది. దీంతో మర్రికుంటపల్లె పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ వినయ్, పంచాయతీ కార్యదర్శి వాసనూరి గంగాదేవి వెంటనే స్పందించి రక్షిత మంచినీటి మోటారు మరమ్మతులు చేయించి అమర్చే సమయంలో బోరుకు సంబంధించిన కేబుల్ వైరు చోరీకి గురైంద. దీంతో పంచాయతీ కార్యదర్శి పంచాయతీ బోరు మోటారు చోరీపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో గ్రామంలో మంచినీటి సమస్య తలెత్తకుండా వినయ్ మంచినీటి ట్యాంకుల ద్వారా సరఫరా చేయించారు. కేబుల్ వైరు చోరీపై దర్యాప్తులో పోలీసుల జాప్యం చేస్తుండడంతో మంచినీటి సమస్య పరిష్కరించేందుకు ఎంపీడీవో భానుమూర్తిరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వేణుగోపాల్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ వినయ్‌లు ఉన్నతాధికారులను సంప్రదించి ఎట్టకేలకు సుమారు రూ.90వేలు విలువ చేసే కేబుల్ వైరు ఏర్పాటు చేసి మంగళవారం రక్షిత మంచినీటి బోరు మోటారు ఏర్పాటు చేయించారు. దీంతో గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం అయ్యింది. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, పంచాయతీ కార్యదర్శి గంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ బస్సుల ప్రైవేటీకరణ ఆపాలి - ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి

మైదుకూరు, జూన్ 23, ప్రభాతవార్త:

ఆర్టీసీలో ఉన్న 10 వేల ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, విద్యుత్ బస్సులను ప్రైవేట్ సంస్థలకు ఇవ్వకుండా ఆర్టీసీ ద్వారానే నిర్వహించాలని ఏపీ పీటీడీ (ఆర్టీసీ) ఉద్యోగ సంఘాల జేఏసీ మైదుకూరు డిపో నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మైదుకూరు డిపో వద్ద బ్యానర్లతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆర్టీసీ ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలని నినదించారు. విద్యుత్ బస్సులను ప్రైవేటు ఆఫీసులకు ఇవ్వకుండా ఆర్టీసీ ద్వారానే నిర్వహించాలి ఆర్టీసీలో ఉన్న 10 వేల ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ఫ్రీ శక్తి పథకం విజయవంతంగా నడిపేందుకు 4 వేల కొత్త బస్సులను ఆర్టీసీ ద్వారా కొనుగోలు చేయాలి. సర్క్యులర్ నెంబర్ 1/2019ను అన్ని డిపోలు/ యూనిట్లలో తప్పనిసరిగా అమలు చేయాలి. ఆర్టీసీ ఉద్యోగులకు విలీనానికి ముందు ఉన్న పాత విధానంలో రిఫరల్ ఆసుపత్రుల ద్వారా వైద్య సౌకర్యాలు కల్పించాలి. 11వ పీఆర్సీ, డీఏ బకాయిలను వెంటనే ప్రకటించి చెల్లించాలి. 12వ పీఆర్సీ కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలి. ఈ డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపో యూనిట్ల వద్ద బ్యానర్లతో నిరసనలు చేపట్టినట్లు జేఏసీ నాయకులు తెలిపారు. సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ పి టి డి (ఆర్టీసీ) ఉద్యోగ సంఘాల జేఏసీ మైదుకూరు డిపో వారు పాల్గొన్నారు.



## జగన్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు : మాజీ ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు జూన్ 23 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పై కూటమి నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని సరైన బుద్ధి చెప్పేందుకు వెనకాడమని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. ఆవు చేలో మీస్తే దూడ బయట మేస్తుందా అన్న చందంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బాటలోనే ఎమ్మెల్యే పంతం నానాజీ ప్రయాణం చేస్తున్నారని, అధికారంలో ఉన్నామని ఏమి మాట్లాడినా చెల్లుతుందని అనుకోవడం పొరపాటని వివరించారు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని గుర్తుంచుకోవాలన్నారు. జగన్ దమ్ము, ధైర్యం గల వ్యక్తి అని ఢిల్లీని ఢీకొట్టి సొంత పార్టీ పెట్టుకొని, ప్రజా సంకల్ప యాత్ర పెట్టి అధికారంలోకి వచ్చారని గుర్తు చేశారు. పంతం నానాజీ రాజకీయ జీవితం ఈ 5 సంవత్సరాల తర్వాత ముగియనుందని జోష్యం చెప్పారు. ఒక్కసారి ఎమ్మెల్యే అయితేనే ఇలా వ్యవహరిస్తున్నా రని అన్నారు. జగన మోహన్ రెడ్డి ఏనాడు ప్రతిపక్ష నాయకులను కించపరిచేలా మాట్లాడలేదని తెలిపారు. మరోసారి పంతం నానాజీ ఇలా మాట్లాడితే రాజమండ్రి కి వచ్చి బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

## బహిరంగ వేలం

పెండ్లిమర్రి, జూన్ 23, ప్రభాతవార్త:

మండలంలోని నందిమండలం గ్రామంలో వెలసిన శ్రీ కొండగంగమ్మ దేవస్థానం నందు ఈ నెల 25వ తేదీ ఉదయం 11.30 గంటలకు టెంకాయలు అమ్ముకొనే హక్కుకు గాను బహిరంగ వేలం జరపనున్నట్లు ఆలయ ఈవో మారుతీప్రసాద్ తెలిపారు. డిపాజిట్‌గా రూ.30వేలు చెల్లించి పాటలో పాల్గొనాలని హిందువులకు మాత్రమే వేలం పాడే అవకాశం ఉందన్నారు.

## అక్రమ కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి



బద్వేల్, జూన్ 23, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన చేయాల్సిన కొందరు ఉపాధ్యాయులు ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల నిర్వహణలో నిమగ్నమై విద్యను వ్యాపారంగా మారుస్తున్నారని ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి అనిల్ ఆరోపించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న "సంకల్ప కోచింగ్ సెంటర్"పై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ, ప్రభుత్వ జీతాలు పొందుతున్న కొందరు ఉపాధ్యాయులు సెంటర్లు నిర్వహిస్తూ తల్లిదండ్రుల ఆశలను, విద్యార్థుల భవిష్యత్తును వ్యాపార వస్తువుగా మార్చుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వ సేవా నియమావళిని ఉల్లంఘిస్తూ కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖాధికారి (డీఈఓ) దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు చేపట్టకపోతే విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఏ నాయకులు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారెడ్డిపల్లెలో రైతన్న మీకోసం కార్యక్రమం



ముద్దనూరు, జూన్ 23 (ప్రభాతవార్త):

మండలంలోని చెన్నారెడ్డిపల్లె గ్రామంలో మంగళవారం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు ఏపీ ఎయిమ్స్ 2.0 యాప్ ద్వారా యూరియా, డీఏపీ ఎరువుల పంపిణీ విధానం గురించి వివరించారు. ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ కలిగిన రైతులు తప్పనిసరిగా ఏపీ ఎయిమ్స్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి పథకాల వివరాలను తెలుసుకోవాలని సూచించారు. అలాగే రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకునేందుకు ప్రభుత్వం సూచిస్తున్న పంచ సూత్రాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ రంగంలో నూతన సాంకేతికతలను వినియోగించుకోవడం, ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు పి. కన్నా, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రాధికతో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రోడ్లపై మురికి నీరు..

బ్రహ్మంగారిమఠం జూన్ 23 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బద్వేల్ రోడ్ లో స్టేట్ బ్యాంక్ మరియు శ్రీ వేమారెడ్డి అన్నదానం సత్రం ఎదురుగా ఉన్న ప్రధాన రోడ్డులో ప్రతినిత్యం మురుకినీళ్లు పారుతూ దుర్వాసన వెదజల్లు తుంటే పాదాచారులకు,పోలేరమ్మ గుడి వెళ్లే భక్తులకు,బ్యాంక్ వెళ్లే కస్టమర్లకు,ఇబ్బందికరంగా వున్నా స్థానిక పంచాయతీ అధికారులు ఎంపిడిఓ చూసి చూడనట్లుగా వ్యవహరించడంపై స్థానికులు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ప్రధాన రహదారుల పైన ఇలా నీరు పారుతుంటే మండల అధికారులు కూడా స్పందించకపోవడం బాధాకరం.ఇప్పటికైనా అధికారులు స్పందించి వీటిని అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## డిఆర్ఓకు వినతి పత్రాన్ని అందించిన రైతు కుటుంబం

కడప కార్పొరేషన్ జూన్ 23 ప్రభాతవార్త:



తన కుటుంబ జీవనాధారమైన తన రెండెకరాల భూమిని ఇతరుల పేరుకు మార్చేశారనీ.. మా పొలాన్ని మా పేరు మీదికి తిరిగి మార్చాలని వల్లూరు మండలం ఎ.ఓబాయపల్లికి చెందిన రైతు కూరపాటి పెద్ద కొండయ్య తన కుటుంబంతో కలిసి మంగళవారం కడప కలెక్టరేట్ లో డిఆర్ఓను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా విలేకరులతో వారు మాట్లాడుతూ వల్లూరు మండలంలోని గోటూరు పొలం సర్వే నెంబు: 63/1, 64 లలో తనకు రెండు ఎకరాల వ్యవసాయ భూమి ఉందన్నారు. తన బంధువు బెదిరించి మా భూమిని అక్రమంగా తన పేరుతో మార్చుకున్నాడని ఆరోపించారు. తన నలుగురు కుమార్తెల వివాహానికి చేసిన అప్పులు తీర్చడానికి, కుటుంబ జీవనానికి ఆధారమైన తన భూమిని తిరిగి ఇప్పించి న్యాయం చేయాలని జిల్లా అధికారులను వేడుకున్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

పీలేరు జూన్ 24 ప్రభాతవార్త:

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కంభం సతీష్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పను లు అధికార పార్టీ నాయకులకేనా అంటూ అధికారులను నిలదీశారు . ఉపాధి హామీ పథకంలో పశుగ్రాసం, మామిడి, కొబ్బరి చెట్లు సాగు చేసుకున్నా బిల్లులు పెట్టడం లేదని నిలదీశారు. ప్రశ్నిస్తే వైఎస్సార్సీపీకి చెందినవారంటూ సమాధానం చెబుతున్నారని ఆరోపించారు. ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో ఎక్కడా మంచి నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ లైన్ ల సమస్యలు, వీధి లైట్లు, మురుగు నీటి కాలువల సమస్యలు పరిష్కరించాలని అధికారులను కోరారు. గతం ప్రభుత్వం హయాంలో హౌసింగ్ లో మంజూరైన ఇళ్లు జూలై ఆఖరులోపు పూర్తి చేయాలని డీఈ రమణయ్య తెలిపారు. లేనియెడల రద్దు కాబడుతాయని చెప్పారు. ఈ కార్యక్రమలో ఎంపీడీవో శివశంకర్, వైస్ ఎంపీపీలు ఎన్.వి. చలపతి, హరిత, ఏఎంసీ చైర్మన్ రామ్మూర్తి, మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

## పిఆర్సి ని వెంటనే అమలు చేయాలి



దువ్వూరు, జూన్ 23, ప్రభాతవార్త:

విద్యుత్ ఉద్యోగులకు వెంటనే పిఆర్సి కమిటీలు వేసి అమలు చేయాలని సిబ్బంది కోరారు. మంగళవారం దువ్వూరు సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ స్ట్రగుల్ కమిటీ మేరకు నిరసన తెలిపారు. ఈ నిరసనలో వారు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులను సంస్థలో విలీనం చేయాలని, ఏప్రిల్ 2026 నుండి వేతన సవరణ అమలు చేయాలని పేర్కొన్నారు. పెండింగ్ కరువు భత్యం చెల్లించాలని, కనీస వేతనం 48వేలకు పెంచాలన్నారు. సమస్యల పరిష్కారం కొరకు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. యాజమాన్యం స్పందించి వెంటనే తమ డిమాండ్ లను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ నాయకులు రమణ, నరసింహులు, వెంకటకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ నిలుపుదలకు హామీ

నందలూరు, జూన్ 23 ప్రభాతవార్త:

నందలూరు రైల్వే స్టేషన్ అభివృద్ధి, రైళ్ల నిలుపుదల అంశాలపై రైల్వే కన్సల్టేటివ్ సభ్యుడు రాచూరి మురళి విశాఖపట్నంలో సౌత్ కోస్ట్ రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజర్ వై. బాలాజీ కిరణ్‌ను కలిశారు. ఈ సందర్భంగా నందలూరు రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యాల పెంపు, మరిన్ని రైళ్ల నిలుపుదల అవసరాన్ని ఆయన వివరించారు. దీనిపై స్పందించిన రైల్వే అధికారులు వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ (12797/12798)కు త్వరలో నందలూరులో స్టాపేజీ కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు హామీ ఇచ్చారు. అలాగే భవిష్యత్తులో మరికొన్ని రైళ్ల నిలుపుదలకు సంబంధించిన ప్రతిపాదనలను కూడా పరిశీలిస్తామని తెలిపారు. నందలూరు రైల్వే స్టేషన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసే దిశగా చర్యలు చేపడతామని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సహకరించిన రైల్వే అధికారులకు రాచూరి మురళి కృతజ్ఞతలు తెలిపారు. రైల్వే ఆదాయం పెరిగేలా ప్రజలు అధికంగా రైలు ప్రయాణాలు చేయాలని, తద్వారా మరిన్ని రైళ్ల నిలుపుదల సాధ్యమవుతుందని ఆయన కోరారు.

## ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవ

వేంపల్లె జూన్ 23 ప్రభాతవార్త

రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) ఆర్కే వ్యాలీ క్యాంపస్‌లో ఇటీవల నిర్వహించిన యూజీ2026 అడ్మిషన్ కౌన్సెలింగ్ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అందించిన సేవలు ప్రశంసనీయమని డైరెక్టర్ విజయ్ ప్రకాశ్ పేర్కొన్నారు.నాలుగు రోజుల పాటు నిర్వహించిన అడ్మిషన్ కౌన్సెలింగ్ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు విధులు నిర్వహించి విద్యార్థులు, తల్లిదండ్రులకు అవసరమైన సహాయ సహకారాలు అందించారు. కళాశాలకు సెలవులు ఉన్నప్పటికీ విద్యార్థులు తమ స్వస్థలాల నుంచి క్యాంపస్‌కు వచ్చి స్వచ్ఛందంగా సేవలందించడం అభినందనీయమని డైరెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనాలని, సమాజాభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. యువత సేవాభావంతో ముందుకు వస్తే దేశాభివృద్ధికి మరింత తోడ్పాటు అందుతుందని అన్నారు. భారతీయుల సేవా స్ఫూర్తి, సంస్కృతి గొప్పదనాన్ని ప్రపంచ నలుమూలలకు చాటిచెప్పేలా ప్రతి విద్యార్థి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ జె. దీప్తి, ప్రోగ్రామ్ ఆఫీసర్లు రమేష్ కైలాస్, తిరుపతి రెడ్డి, అనిత, కోటేశ్వరి, సుబ్బారాయుడు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూములో హెచ్చరిక బోర్డు నాటాలి



బద్వేలు, జూన్ 23, ప్రభాతవార్త

పోరుమామిళ్ల,బద్వేలు మెయిన్ రోడ్డు ఇరువైపులా వున్న భూ అక్రమనలను దొంగ ఆన్లైన్లను విచారణ చేపట్టాలనీ కోరుతూ మంగళవారం సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డిఓ చంద్రమోహన్‌కు వినతి పత్రం అందించారు. సందర్భంగా జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గత బి కోడూరు మండల తహసిల్దార్ హయాంలో జరిగిన భూకబ్జాలపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలనీ కోరారు. మండలంలో వందల ఎకరాల భూములు ఆక్రమణ గురయ్యాయని గత తాసిల్దార్ హయాంలో బద్వేలు పోరుమామిళ్ల ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న ప్రభుత్వ భూముల అక్రమ ఆన్లైన్ వ్యవహారంపై ఉన్నత స్థాయి విచారణ జరిపించి కబ్జాదారుల చేతుల్లో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. వీటిపై స్పందించిన ఆర్డిఓ బి, కోడూరు, తహసీల్దార్‌ను పిలిపించి సర్వే చేసి తనకు రిపోర్టు చేసి తనకు సమర్పించాలని కోరినట్లు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జకరయ్య,అనిల్ ఏరియా కమిటీ సభ్యులు విజయరావు జయపాల్, గంట, మహబూబ్ బాషా, చంద్రపాల్ నాయకులు ఈశ్వర్. వెంకటేష్ పాల్గొన్నారు.

## పులివెందులలో విజిలెన్స్ దాడులు



పులివెందుల, జూన్ 23 ప్రభాత వార్త :

విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు పులివెందుల పట్టణంలో నిర్వహించిన తనిఖీల్లో అక్రమంగా నిల్వ ఉంచిన విత్తనాలను గుర్తించి జప్తు చేశారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం పులివెందుల ముద్దనూరు రోడ్డులోని ఎరువుల దుకాణాన్ని అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తనాల అమ్మకాలు, కొనుగోళ్లకు సంబంధించిన రికార్డులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. విత్తనాలు నిల్వ ఉంచిన గోదాముకు అనుమతులు లేకపోవడంతో మొత్తం 799.725 కిలోల విత్తనాలు, వాటి విలువ సుమారురూ.4,57,500లను జప్తు చేశారు. దీనిపై 6(ఏ) కేసు నమోదు చేసి, తదుపరి చర్యల నిమిత్తం జాయింట్ కలెక్టర్‌కు నివేదించారు. అలాగే దుకాణంలోని పురుగుమందుల స్టాక్ రిజిస్టర్‌లో అమ్మకాలు, కొనుగోళ్ల వివరాలు సక్రమంగా నమోదు చేయలేదని గుర్తించారు. రికార్డులను సరిచేసుకునేందుకు గడువు ఇస్తూ మొత్తం 619 లీటర్ల పురుగుమందులు, వాటి విలువ సుమారు రూ.9,38,900ల అమ్మకాలను తాత్కాలికంగా నిలిపివేశారు.ఈ తనిఖీల్లో విజిలెన్స్ వ్యవసాయ అధికారి జి. లక్ష్మణ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ ఎస్ఎండీ రఫీ, పులివెందుల వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి పాల్గొన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారులపై చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

## వ్యవసాయ మోటార్ల చోరీ..

బ్రహ్మంగారిమఠం జూన్ 23 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సోమిరెడ్డి పల్లె పంచాయతీ రాచెరువు పొలాల్లో ఉన్నటువంటి రైతులు వజ్రాల బ్రహ్మయ్య, ఊటుకూరు సిద్ధారెడ్డి, శివారెడ్డి అనే రైతుల పొలాల్లో మోటార్లను ఆదివారం రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనంగా తీసుకెళ్లారు. రైతులు పంటలు సరిగా పండక అప్పుల ఊబిలో కూరుకు పోతున్న తరుణంలో కూడా ఇలాంటి దొంగతనాలు జరగడంపై పోలీస్ లకు సమాచారం అందించారు, పోలీసులు వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. రైతులు లబదిబోమంటున్నారు కావున ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

## యాప్ ద్వారానే యూరియా, డిఏపి



వీరపునాయునిపల్లి జూన్ 23 ప్రభాతవార్త :

మండలంలోని గంగిరెడ్డి పల్లి గ్రామం నందు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా ఈ నెల 22 నుంచి రైతన్నా మీకోసం కార్యక్రమంను అమలు చేస్తోందని కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి తెలిపారు. మండలం వ్యాప్తంగా ఉన్న అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో రైతన్నా మీకోసం కార్యక్రమం జరుగుతుందని అయన తెలిపారు. మండల వ్యవసాయాధికారి శ్యామ్ బాబు తో కలిసి గంగిరెడ్డిపల్లె గ్రామంలో జరుగుతున్న కార్యక్రమాన్ని అయన పరిశీలించారు. AD నరసింహారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో పెను మార్పుల ద్వారా సాగును లాభసాటి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలుకార్యక్రమాలను చేపడుతోందని, ఇందులో భాగంగా పంచ సూత్రాల ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్రమాలపై ఈ నెల 22 నుంచి 27 వ తేదీ వరకు ప్రతీ రైతు ఇంటికి అధికారులు వెళ్లనున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎల్నినో ప్రభావంపై రైతులు తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవాలని, సూక్ష్మ నీటి సాగు పద్ధతులను పాటించాలని, వర్షపు నీటిని నిల్వ చేసేలా ఫార్మ్ పాండ్లను ఏర్పరుచుకోవాలని, పకృతి వ్యవసాయం చేయండి తద్వారా నేల తేమను నిల్వవుంచడం వంటివి పాటించాలని కోరారు.కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రమణ, శశికళ రైతులుపాల్గొన్నారు.

## విద్యుత్‌కాంట్రాక్టు కార్మికులను సంస్థలో విలీనం చేయాలి

రాజంపేట, జూన్ 23 ప్రభాతవా

ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ విద్యుత్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కాంట్రాక్టు కార్మికులను సంస్థలో విలీనం చేయాలని ఆందోళన చేశారు. స్థానిక డివిజన్ కార్యాలయం వద్విద్యుత్ ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈ. శ్రీహరి మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులకు ఏప్రిల్ 2026 వేతన సవరణ కమిటీ ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లో మూడు డిఏల (కరువు భత్యం) బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేసి, సంస్థలో విలీనం చేయాలని కోరారు. తెలంగాణ తరహాలో కాంట్రాక్టు కార్మికుల కు కనీస వేతనం 48వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్వేలి రవికుమార్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో ఎనర్జీ అసిస్టెంట్ గ్రేడ్ 2 జేఎల్ఎంలుగా జాయిన్ అయినా వారికి గవర్నమెంట్ విద్యుత్ సంస్థ జూనియర్ లైన్మెన్ గా పరిగణించినారు. దీని అర్థం వారు విద్యుత్ సంస్థ ఉద్యోగులే కదా అన్నారు. అయితే ఇతర పనులు కూడా చేపిస్తున్నారని ఇది చట్టరీత్యా నేరం దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విద్యుత్ శాఖలో పనిచేయడం అంటే ఎప్పుడూ అందుబాటులో ఉండడేమే అన్నారు. ఈ పని ఒత్తిడి వల్ల ఏమన్నా అనర్థం జరిగే ఆస్కారం ఉంది కాబట్టి వారికి విద్యుత్ సంస్థ పనులు మాత్రమే చేయించుకోవాలని కోరారు. ఈపీఎఫ్ నుండి జిపిఎఫ్ గా మార్చాలన్నారు., 2014 కోర్టు కేసు వారికి పదోన్నతి కల్పించాలన్నారు. ఓఅండ్ఎం ఉద్యోగులకు ప్రమాద అలవెన్స్, పెట్రోల్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం వెంటనే స్పందించి, ఉద్యోగులలో, కార్మికులతో వున్న అశాంతిని తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (యూఈఈయు) డివిజన్ అధ్యక్షుడు ఎం ఎరుకల రెడ్డి, రమేష్, రాజా, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్( యు ఈ సి డబ్ల్యూ యు) డివిజన్ అధ్యక్షులు డి సుధాకర్, డివిజన్ కార్యదర్శి పి బాలకృష్ణ, మరియు డివిజన్లో పని చేస్తే జేఎల్ఎం, ఆపరేటర్లు కంప్యూటర్, ఆపరేటర్స్, వాచ్ మెన్స్, మహిళా కార్మికులు పాల్గొన్నారు.



## ఘనంగా పీర్ల ఊరేగింపు వేడుకలు

ప్రొద్దుటూరు జూన్ 23 ప్రభాతవార్త

ఈనెల 26 నెంతో పవిత్రంగా జరుపుకునే మొహరం పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న వేడుకలలో భాగంగా మంగళవారం చిన్న సరిగెత్తు సందర్భంగా స్థానిక 25వ వార్డు మట్టి మజీద్ వీధిలో దంతుమియా అండ్ సన్స్ అధినేత వార్డు టిడిపి ఇన్చార్జ్ ఖాదర్ వలి మరియు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా పీర్ల ఊరేగింపు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో జీవనం కొనసాగించాలని స్వామిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ గురుకులాల్లో పార్ట్‌టైం టీచర్లకు వెట్టిచాకిరి?

పులివెందుల ,జూన్ 23 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న పార్ట్‌టైం టీచర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని స్టేట్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ ఆరోపించింది. తమ సమస్యలను ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. పార్ట్‌టైం టీచర్లకు తాత్కాలి కంగా మాత్రమే విధులు నిర్వహించాలని సూచించి నప్పటికీ, జిల్లా స్థాయి అధికారులు, ప్రిన్సిపల్స్, రెగ్యులర్ సిబ్బంది చేయా ల్సి న పలు బాధ్యతలను కూడా తమపై మోపుతు న్నారని ఆరోపించారు. ఎటువంటి జాబ్ చార్ట్, వర్కింగ్ ప్యాటర్న్ ఇవ్వకుండా రోజంతా విధులు నిర్వహిం చేలా ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై సాంఘిక సంక్షేమ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. కొంతమంది అధికారులు ఫోన్ ద్వారా బెదిరింపులకు పాల్పడుతూ, విధులు చేయకపోతే తొలగిస్తామని హెచ్చరిస్తు న్నారని ఆరోపించారు. కడప జిల్లాలోని కొందరు అధికారులు పార్ట్‌టైం టీచర్లపై ఒత్తిడి తీసుకొస్తున్నారని, అన్ని రెగ్యులర్ విధులు, అదనపు పనులు చేయాలని ఆదేశిస్తున్నారని తెలిపారు. తమను ఉద్యోగ భద్రత లేకుండా భయాందోళనలకు గురి చేస్తున్నారని వాపోయా రు.మార్చి, ఏప్రిల్ నెలలతో పాటు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలి. పార్ట్‌టైం టీచర్లను కాంట్రాక్ట్ టీచర్లుగా గుర్తించా లి అని స్పష్టమైన జాబ్ చార్ట్, వర్కింగ్ ప్యాటర్న్ జారీ చేయాలినీ డిమాండ్ చేశారు.ఏడాది మొత్తం సేవలకు అనుగుణంగా సకాలంలో వేతనాలు చెల్లించాలనీ ఉద్యోగ భద్రత కల్పించాల న్నారు..ఇప్పటికే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలకు పలుమార్లు వినతిపత్రాలు అందించినా సమస్య పరిష్కారం కాలేదని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఇటీవల శాసన మండలిలో పార్ట్‌టైం టీచర్ల సమస్యలపై ప్రస్తావన వచ్చినప్పటికీ ఎటువంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని పేర్కొంది. ప్రభుత్వం వెంటనే స్పందించి పార్ట్‌టైం టీచర్ల సమస్యలను పరిష్కరించి, న్యాయం చేయాలని స్టేట్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ అమరావతి సభ్యులు డిమాండ్ చేశారు.



## ప్రతి పౌరుడు (సర్) ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

రామసముద్రం జూన్ 23 ప్రభాతవార్త

మాజీ ముఖ్య మంత్రి పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో రామసముద్రం మండలం ఎంపిపి రమణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని కేసీ పల్లె గ్రామ పంచాయతీ లో (సర్ ) ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు,ఎంపిపి రమణారెడ్డి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం చేపట్టిన సర్ కార్యక్రమాన్ని ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత తప్పనిసరిగా ఓటరు జాబితాలో తనపేరుని నమోదు చేసుకోవాలని, ఓటరు జాబితా ప్రజాస్వామ్య బలోపేతానికి ఎంతో అవసరమని ఎన్నికలసంఘం చేపడుతున్న ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీలోని పలు గ్రామాలను సందర్శించి ప్రజలు సమస్యలు, ఓటరు సర్ నమోదు సంబంధిత సందేహాలను తెలుసుకుని,అవసరమైన సూచనలు అందించారు, అలాగే మానేవారి పల్లె గ్రామ పంచాయతీలో మంగళవారం మానేవారిపల్లె వైసీపీ సీనియర్ నాయకులు జయరామిరెడ్డి ఆధ్వర్యంలో బుడ్డారెడ్డి గ్రామపంచాయతీ లో విస్తృతం గా పర్యటన చేస్తూ గ్రామాల్లో ప్రజలకు సర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎంపిపి రమణారెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి, వైసీపీ నాయకులు బుడ్డారెడ్డి ప్రజలు పాల్గొన్నారు.



### పీఆర్సీ కమిటీ ఏర్పాటు, కాంట్రాక్టు కార్మికుల విలీనం
## కోసం విద్యుత్ ఉద్యోగుల నిరసన



మైదుకూరు, జూన్ 23,ప్రభాతవార్త:
పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలని, కాంట్రాక్టు కార్మికులను సంస్థలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ ఉద్యోగుల స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మైదుకూరు ఎస్పీఎం ఆవరణలో నిరసన కార్యక్రమం చేపట్టారు. స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర నాయకులు బి. నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఏప్రిల్ 2026 వేతన సవరణ కోసం పీఆర్సీ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలి. పెండింగ్‌లో ఉన్న 3 కరువు భత్యం బకాయిలను చెల్లించాలి. కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేసి సంస్థలో విలీనం చేయాలి తెలంగాణ తరహాలో కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం రూ.48 వేలు చెల్లించాలి. ఎస్పీఎం కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడంతో పాటు ఈపీఎఫ్ అమలు చేయాలి. ట్రైపాడ్ అగ్రిమెంట్ ప్రకారం 2024 పీఆర్సీ సందర్భంగా యాజమాన్యం, యూనియన్ల ఒప్పందంలో భాగంగా మ్యానింగ్ సబ్ స్టేషన్లను యథాస్థానంలో ఉంచుతామని హామీ ఇచ్చారని, ప్రస్తుతం వాటిని ప్రైవేటీకరణ చేసే ఆలోచన సరికాదని నాయకులు విమర్శించారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు స్ట్రగుల్ కమిటీ పిలుపు మేరకు ఆందోళనా కార్యక్రమాలు కొనసాగిస్తామని, యాజమాన్యం వెంటనే స్పందించి ఉద్యోగులు, కార్మికుల్లో ఉన్న అశాంతిని తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు స్ట్రగుల్ కమిటీ నాయకులు సుధాకర్ రెడ్డి, గుద్దేటి సుబ్బరాయుడు, నాగేశ్వర్ రెడ్డి, జెల్లీ రమణ, మనోజ్, డేవిడ్ రాజు, బాలకృష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కోతకు గురైన నిత్యపూజకోన రహదారి

సిద్ధవటం, జూన్ 23 ప్రభాతవార్త
మండలంలోని వంతాటిపల్లి గ్రామం లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజేశ్వర కోనకు వెళ్లే రహదారి, కొండ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షానికి, సరికోన, రాగిమానువంక ,మూతికోన పంచలింగాలగుడి సమీప ప్రాంతంలో రహదారి కోతకు గురై రహదారి పూర్తిగా దెబ్బ తినడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారి పలు వాహనాలు రహదారిలో నిలిచిపోతున్నాయి. భక్తులు తమ మొక్కులు తీర్చుకోవడానికి కాలినడకన వెళ్లాలన్న రాళ్లు బయటపడడంతో భక్తులకు ఇబ్బందికరంగా మారి అవస్థలు పడుతున్నారు ప్రతి సోమవారం, భక్తులు, పలు ప్రాంతాల నుండి తమ మొక్కుబడులు తీర్చుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు వస్తున్నారు మహాశివరాత్రి, కార్తీక మాసాలలో ఉమ్మడి కడప జిల్లా, ఇతర జిల్లాల నుండిమరియు పలు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. రహదారి పూర్తిగా దెబ్బతిని పోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు మరియు మహిళలకు టాయిలెట్ , స్నానపు గదులు లేకపోవడంతో మహిళా భక్తులు ఆరు బయట ప్రదేశంలో బట్టలు మార్చుకోవాలంటే ఇబ్బందిగా ఉందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు స్వామివారికి భక్తులు ఇచ్చిన కానుకలు లక్షల్లో ఆదాయం వస్తున్న అభివృద్ధి శూన్యం.రహదారి చిన్నపాటి వర్షానికి దెబ్బతిని 10 రోజులు కావస్తున్న పట్టించుకునే నాధుడే లేడంటూ శివయ్య భక్తులు తెలిపారు.నిత్యపూజేశ్వరకోన ఎండోమెంట్ తరపున ఈవోగా ఇంచార్జ్ పాలనలో కొనసాగిస్తున్నారు నిత్య పూజేశ్వర కోనకు పర్మనెంట్ ఈవోను నియమించి భక్తులకు కావలసిన మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని దెబ్బతిన్న రహదారి పనులు చేపట్టాలని తెలిపారు. ఈ విషయమై ఇన్చార్జి ఈవో సురేష్ కుమార్ రెడ్డి వివరణ కోరగా దెబ్బతిన్న రహదారి పరిశీలించి భక్తులకు, రాకపోకల వాహనాలకు ఇబ్బంది లేకుండా పనులు చేపట్టేందుకు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పనులు చేపడతామన్నారు.



## హుండీ ఆదాయం 9 లక్షల 79వేలు

రాజుపాలెం, జూన్ 23, ప్రభాతవార్త.
మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో గల శ్రీ చెన్నకేశవ స్వామి, శ్రీ సంజీవరాయ స్వామి, భీమలింగేశ్వర స్వామి ఆలయాలకు సంబంధించిన హుండీ లెక్కింపు కార్యక్రమం మంగళవారం దేవస్థానం ఛైర్మన్ జి ఎల్ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఈవో వెంకటరమణ, పర్యవేక్షణ అధికారి మారుతి ప్రసాద్ సమక్షంలో నిర్వహించడమైనది. ఈ హుండీ లెక్కింపు లో రూ. 9లక్షల 79వేల 672లు ఆదాయం దేవస్థానమునకు వచ్చినది. ఈ కార్యక్రమంలో ఈవో కొండ గంగమ్మ, ధ ర్మకర్త మండలి సభ్యులు నరసింహారెడ్డి, మాజీ ఛైర్మన్ రామసుబ్బారెడ్డి, వేమ నారాయణ,ఆలయ పండితులు, సీనియర్ అసిస్టెంట్ రామ్మోహన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## స్మశాన వాటిక ఏర్పాటు చేయాలి

ఖాజీపేట, జూన్ 23, ప్రభాతవార్త



మండలంలోని రావుల పల్లె పంచాయతీ పరిధిలో గల పాటిమీదపల్లె గ్రామానికి శాశ్వత స్మశాన వాటికను ఏర్పాటు చేయాలని రావులపల్లె మాజీ ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్‌కు విజ్ఞప్తి చేశారు. "రైతన్న మీకోసం" కార్యక్రమంలో భాగంగా సోమవారం ఖాజీపేట మండలంలోని చెముళ్లపల్లె, దుంపలగట్టు గ్రామాల్లో కలెక్టర్ పర్యటించారు. ఈ సందర్భంగా దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి కలెక్టర్‌ను ప్రత్యేకంగా కలిసి పాటిమీదపల్లె గ్రామస్తుల దశాబ్దాల నాటి సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గ్రామానికి ఇప్పటి వరకు స్మశానం లేకపోవడంతో, ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలు నిర్వహించడానికి గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని లక్ష్మిరెడ్డి కలెక్టర్‌కు వివరించారు. లక్ష్మిరెడ్డి విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ స్మశాన వాటిక ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ స్థలాన్ని వెంటనే గుర్తించాలని మండల తహసీల్దార్‌ను ఆదేశించారు. స్థలాన్ని పరిశీలించి, త్వరితగతిన నివేదికలు, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మండల తహసిల్దార్ కు కలెక్టర్ సూచించారు.మాజీ ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి చొరవ తీసుకొని సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం, దానికి కలెక్టర్ సానుకూలంగా స్పందించి అధికారులను ఆదేశించడంతో పాటిమీదపల్లె గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నాళ్లుగానో వేధిస్తున్న స్మశాన సమస్యకు లక్ష్మిరెడ్డి కృషితో త్వరలోనే శాశ్వత పరిష్కారం లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## 2 ఏళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం ఇంటింటి ప్రచారాన్ని విజయవంతం చేయాలి

పీలేరు జూన్ 23 ప్రభాతవార్త:
కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలితాలను ప్రజలకు నేరుగా చేరవేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన "2 ఏళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం" ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని పీలేరు నియోజకవర్గంలో విజయవంతం చేయాలని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అన్నమయ్య జిల్లా కలికిరి మండలం నగిరిపల్లి ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు, మండల, పట్టణ, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు బూత్ కన్వీనర్లు,కార్యకర్తలు, నల్లారి అభిమానులతో సమావేశం నిర్వహించి ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జూన్ 25, 2026 నుండి 35 రోజులపాటు ఈ బృహత్తర కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. క్లస్టర్, యూనిట్, బూత్ (డిగీతీ) ఇన్‌ఛార్జ్‌లు సమన్వయంతో ప్రతి ఇంటినీ సందర్శించాలని సూచించారు. "రెండేళ్లలో మన కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, సుపరిపాలన, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలను కరపత్రాల ద్వారా ప్రతి ఇంటికీ చేరవేయాలి. ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని, వారి సందేహాలు నివృత్తి చేయాలి. ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేసి ప్రజల నమ్మకాన్ని మరింత పెంచాలని ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. జూన్ 25న గుర్రంకొండ, వాయల్పాడు మండలాల్లో, 26న పీలేరు, కలికిరి,27 కెవిపల్లి కలకడలో ఉదయం, సాయంత్రం జరిగే ఇంటింటి ప్రచార కార్యక్రమాల్లో తాను స్వయంగా పాల్గొంటానని ఆయన వెల్లడించారు. యూనిట్ వైజ్‌గా జరిగే ఈ కార్యక్రమంలో ప్రభుత్వ రెండేళ్ల విజయాలను ప్రజలకు వివరంగా తెలియజేయాలని నాయకులు, కార్యకర్తలను కోరారు. నియోజకవర్గంలోని ప్రతి మండలం, గ్రామంలో జరిగే కార్యక్రమాన్ని "మై టిడిపి" యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

## మా ఊరికి దారి వెయ్యండి అంటూ మొర

బ్రహ్మంగారిమఠం జూన్ 23 ప్రభాతవార్త



మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న శ్రీ వీరబ్రహ్మేంద్ర నగర్ కాలనీవాసుల మొర ఆలకించండి మహాప్రభో పాలకులారా అంటూ చిన్నారులు వారి దీనస్థితిని తెలియజేసుకుంటున్నారు. వివరాల్లేకెళితే బ్రహ్మంసాగర్ లో ముంపుకు గురైన గ్రామాల వాసులు మండల కేంద్రమైన పోస్ట్ ఆఫీస్ కు కిలోమీటర్ దూరంలో ఉన్న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కాలనీ లో దాదాపు 40,50 కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు.వీరు అక్కడ కుటుంబాలు ఏర్పాటు చేసుకుని దాదాపు 20 ఏళ్లు పైబడిన వారికి అక్కడికి పోవడానికి కనీస సౌకర్యమైన రోడ్డు సౌకర్యం కల్పించకపోవడం పై చిన్నారులు వారి భాదలను అధికారులకు తెలియపరచుకుంటున్నారు.ఈ విషయంపై ఎన్నోసార్లు పత్రికల్లో వచ్చినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే గాని మండల నాయకులు గానీ పట్టించుకోకపోవడం చాలా బాధాకరం అని కాలనీవాసులు ఆవేదన చెందుతున్నారు.ఇప్పటికైనా రాజకీయ నాయకులు గానీ అధికారులు గాని స్పందించి మా గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని వారు వేడుకుంటున్నారు.

## యాప్ ద్వారానే ఎరువులు విక్రయించాలి



దువ్వూరు, జూన్ 23, ప్రభాతవార్త:
2026 ఖరీఫ్ సీజన్లో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాల ద్వారా రసానిక ఎరువుల పంపిణీ విధానం ఉంటుందని, ఆ యాప్ ద్వారానే రైతులు ఎరువులు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి అన్నారు. మండల మండల పరిధిలోని పెద్దజొన్నవరం రైతుసేవా కేంద్రంలో యాప్ ద్వారా ఎరువులు తీసుకునే విధానం పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యాప్ లో రైతుల వివరాలు ఎలా నమోదు చేయాలి, ఎరువులు ఎలా నిర్ణయిస్తారు, యూరియా పంపిణీ, ఎరువుల డీలర్ల గుర్తింపు తదితర వాటిని నమోదు చేయాలన్నారు. రైతుల వివరాలు తప్పనిసరిగా పరిశీలించాలని, ఈ యాప్ ద్వారా రైతులకు కేటాయించబడిన యూరియా పరిమాణం, ఎకరాకు సుమారు 3బస్తాల లోపు ఉంటుందన్నారు. అలాగే డిఏపి ఎరువును కూడా పూర్తిగా ఒకే విడతలో అందజేస్తారన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ఈ యాప్ లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని, వారికి ఎంత యూరియా, డిఏపి వస్తుందనే వివరాలు స్పష్టంగా వస్తాయని, వచ్చిన వాటిని డీలర్ల వద్దకు వెళ్లి ఆ ఎరువులను పొందవచ్చు అన్నారు. అలాగే జీలుగల పంపిణీ కార్యక్రమాన్ని కూడా పూర్తి చేశామన్నారు. రెండు రోజుల పాటు కడపలో రైతు దినోత్సవం జరుగుతుందని వాటిలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద జొన్నవరం రైతుసేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పోస్టల్‌లో ఆధార్ క్యాంపు ఏర్పాటు చెయ్యండి



వేంపల్లి: జూన్ 23 ప్రభాతవార్త
వేంపల్లి లో పోస్టల్ డిపార్ట్మెంట్ తరపున ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయుటకు ప్రొద్దుటూరు పోస్టల్ సూపరింటెండెంట్ కు వేంపల్లి జెడ్పిటిసి మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి వినతి పత్రం అందజేశారు,మంగళవారం ప్రొద్దుటూరులో ని పోస్టల్ డిపార్ట్మెంట్ సూపెరిడెంట్ లక్ష్మయ్య కు ఆయన ను కలిసి వేంపల్లి లో ఆధార్ క్యాంపు ఏర్పాటు చేసే ప్రజల సమస్య లకు పరిష్కారం చెయ్యాలని ఆయన కోరారు,, దీంతో అయన స్పందించి తప్ప కుండా ఆధార్ క్యాంపు ఏ ర్పాటు చేస్తానని ఆయన చెప్పినట్టు తెలియజేసారు,,ఈయన వెంట ఆర్ ఎల్ వి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు మైక్సెట్ వితరణ

పీలేరు, జూన్ 23 ప్రభాతవార్త:
మండలంలోని ఇందిరమ్మకాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు పీలేరు పట్టణానికి చెందిన వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ కార్యనిర్వాహక డైరెక్టర్ సోమిశెట్టి సురేష్బాబు మైక్సెట్ వితరణ చేశారు. మంగళవారం విద్యార్థులకు ఉపయోగపడే విధంగా మైక్సెట్ అందజేయడంపై పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో హెచ్ఎం ఓబుల్‌రెడ్డి వాసవిక్లబ్ నాయకులు అనిల్ కుమార్, ఉమామహేష్, వెంకటసురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### జూలై 1న డీఈఈసెట్ 2026 ప్రవేశ పరీక్ష
## హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలి



రాయచోటి జూన్ 23 ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ డీఈఈసెట్)2026 ప్రవేశ పరీక్షను జూలై 1వ తేదీన నిర్వహించనున్నట్లు డైట్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ మడితాటి నరసింహారెడ్డి తెలిపారు.మంగళవారం రాయచోటి లోని డైట్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ: కంప్యూటర్ ఆధారిత పరీక్ష (దితీగి) విధానంలో ఈ ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ అధికారిక వెబ్‌సైట్ https://cse.ap.gov.in !! https://apdeecet.apcfss.in ద్వారా తమ హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. పరీక్ష రోజున హాల్ టికెట్‌తో పాటు ప్రభుత్వం జారీ చేసిన ఏదో ఒక ఫోటో గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్ మొదలైనవి) తప్పనిసరిగా వెంట తీసుకురావాలని తెలిపారు.డీఈఈసెట్ 2026 పరీక్ష నిర్వహణ కోసం ఉమ్మడి కడప జిల్లాలో ఐదు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. వాటిలో ప్రొద్దుటూరులోని శ్రీ రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, కడపలోని కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల, కేఎల్ఎం ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల, రాయచోటిలోని శ్రీ సాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ మరియు భాస్కర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ పరీక్షా కేంద్రాలుగా ఉన్నాయని తెలిపారు.అభ్యర్థులు తమ హాల్ టికెట్‌లో పేర్కొన్న సమయాన్ని పరిశీలించి, పరీక్షా కేంద్రానికి కనీసం ఒక గంట ముందుగానే చేరుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డైట్ అధ్యాపకులు కొండ వెంకటసుబ్బారెడ్డి, మహమ్మద్ ఇలియాస్, ఉషా మాధురి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగుల దాడుల నుండి రైతులను కాపాడండి



వేంపల్లె జూన్ 23 ప్రభాతవార్త
ఏనుగుల బారి నుండి రైతులను,ప్రజలను రక్షించాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఇటీవల కాలంలో రాష్ట్రంలో ఏనుగుల బీభత్సం ఎక్కువైంది. ఆహారం, నీటి కొరత, గుంపుల మధ్య పోరాటాలతో ఏనుగులు అడవుల నుండి సమీప గ్రామాల పంట పొలాల పైబడి పంట పొలాలను ధ్వంసం చేస్తున్నాయని, మనుషులను చంపుతున్నాయని తులసి రెడ్డి అన్నారు. గత వారం రోజులుగా అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండలంలో తలకోన అటవీ ప్రాంతం నుండి ఏనుగుల గుంపులు పల్లెల మీద పడి మామిడి, కొబ్బరి పంటలను నాశనం చేస్తూ, నీటి పైపులు, మోటార్లను విరగగొడుతూ నానా బీభత్సం చేస్తున్నాయి. మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రహ్మణ్యం,పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గపు సమన్వయకర్త ధ్రువ కుమార్ రెడ్డి, రామకృష్ణ,రామాంజనేయరెడ్డి,వెంకటేశు, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బద్రీనాథ్,రాఘవయ్య, వేమా రాజా తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పులివెందుల, జూన్ 23 ప్రభాతవార్త :
రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతు అభివృద్ధే రాష్ట్ర ప్రగతికి పునాది అని పులివెందుల జడ్పీటీసీ సభ్యురాలు మారెడ్డి లతా రెడ్డి అన్నారు. పులివెం దుల మున్సిపాలిటీ పరిధి లోని బ్రాహ్మణపల్లె గ్రామంలో జాతీయ ఆహార నూనెల మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేరుశెనగ రైతు శిక్షణ, అవగాహన కార్యక్ర మంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులకు వేరుశెనగ విత్తన కాయలను పంపిణీ చేశారు. కార్యక్ర మంలో టీడీపీ సీనియర్ నాయకులు మద్దూరు వెంకట్రామిరెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, పులివెందుల మండల టీడీపీ అధ్యక్షుడు మర్తల జగన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు వేరుశెనగ సాగులో పాటించాల్సిన ఆధునిక పద్ధతులు, నాణ్యమైన విత్తనాల ఎంపిక, సమతుల్య ఎరువుల వినియోగం, తెగుళ్లు, పురుగుల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. శాస్త్రీయ పద్ధతులను పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా బలోపేతం కావచ్చని సూచించారు. రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు వివరించారు. వేరుశెనగ సాగును ప్రోత్సహించేందుకు నాణ్యమైన విత్తన కాయలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మారెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల అభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకుని వ్యవసాయ రంగంలో మరింత ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



రైతులు విత్తనాల పంపిణీ చేస్తున్న దృశ్యం

### అంగన్వాడీ కేంద్రాల్లో
## ఇండక్షన్ స్టవ్‌ల వినియోగం తప్పనిసరి

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



మదనపల్లె, జూన్ 23 ప్రభాతవార్త
అన్నమయ్య జిల్లాలోని మొత్తం 1,792 అంగన్వాడీ కేంద్రాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇండక్షన్ స్టవ్‌లు మరియు వంట పాత్రలు సరఫరా చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు.మంగళవారం మదనపల్లె కలెక్టరేట్‌లోని చాంబర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రామసముద్రం అంగన్వాడీ కార్యకర్తలకు కలెక్టర్ చేతుల మీదుగా ఇండక్షన్ స్టవ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలకు ఆధునిక వంట సౌకర్యాలు అందించడం ప్రభుత్వ సంక్షేమ దృక్పథానికి నిదర్శనమన్నారు. ఇండక్షన్ స్టవ్‌ల వినియోగంతో వంట ప్రక్రియ సులభతరం కావడంతో పాటు సమయం ఆదా అవుతుందని పేర్కొన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి హైమావతి, సిడిపిఓలు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెంచరీ ప్యానల్‌ను సందర్శించిన రైతులు

మైదుకూరు, జూన్ 22, ప్రభాతవార్త



కెవికె వనిపెంట పరిధిలోని రైతు సోదరులు మరియు శాస్త్రవేత్తలు బద్వేల్‌లోని సెంచరీ ప్యానల్ లిమిటెడ్ ఫ్యాక్టరీని సందర్శించారు. యూకలిప్టస్ మొక్కల పెంపకం, యాజమాన్య పద్ధతులు, సబ్సిడీ మరియు మార్కెటింగ్ రంగాలపై అవగాహన పెంచుకోవడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం.వనిపెంట కెవికె పరిధిలోని అరటి, పసుపు రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం ఆధ్వర్యంలో ఈ ఫ్యాక్టరీ సందర్శన జరిగింది. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ ప్రతినిధులు యూకలిప్టస్ నర్సరీ నిర్వహణ, సాగుబడి పద్ధతులు, అయ్యే ఖర్చు, నికర రాబడి, కాల పరిమితి మరియు మార్కెటింగ్ సౌకర్యాల గురించి రైతులకు పూర్తి వివరాలు తెలియజేశారు.అంతేకాకుండా, శివపురం మధుసూదన్ రెడ్డి సాగు చేస్తున్న 24 ఎకరాల యూకలిప్టస్ క్షేత్రాన్ని కూడా రైతులు పరిశీలించారు. దీంతో ఈ ప్రాంత రైతులు యూకలిప్టస్ సాగుపై ప్రత్యేక ఆసక్తి చూపుతున్నారు. యూకలిప్టస్ మొక్కల సాగు వివరాలు మరియు వాటి లభ్యత గురించి తెలుసుకోవాలనుకునేవారు 9989494960 నంబర్‌ను సంప్రదించవచ్చు.

## మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

ప్రొద్దుటూరు క్రైం, జూన్ 23, ప్రభాతవార్త:
ప్రొద్దుటూరు అమృతనగర్‌లో 2008లో మరియు 2018లో ఇచ్చిన స్థలాలకు 2200 మందికి మౌలిక వసతులు అయిన విద్యుత్తు, మంచినీరు, రోడ్లు, హౌసింగ్ లోన్లు వెంటనే ఏర్పాటు చేయాలని ఆ కాలనీ వాసులు కోరుతున్నారు. మంగళవారం వారు ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. పై అధికారులతో మాట్లాడి మౌలిక వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. తక్షణం సదుపాయాలు కల్పించకపోతే ధర్నా ముమ్మరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంఒ సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు విజయకుమార్, పకీరయ్య, బాబు, డీవైఎఫ్ఐ కార్యదర్శి విశ్వనాథ్, ఐద్వా అధ్యక్షురాలు విజయ, రాములమ్మ, భానుమతి, పుష్పలత, స్థలాలు లబ్ధిదారులు పెంచల్‌రెడ్డి, రామలింగారెడ్డి, వెంకటేష్, గౌస్‌పీర్, హసీనా, పార్వతి, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార వేత్తగా-ఆర్థిక ప్రగతిలో సరికొత్త చరిత్రగా

చౌడేపల్లి, జూన్ 23 ప్రభాతవార్త
మహిళలు గృహిణి నుంచి వ్యాపార వేత్తగా ఎదిగి ఆర్థిక ప్రగతిలో సరికొత్త చరిత్రను నెలకొల్పాలని పరిశ్రమల ప్రోత్సాహిక అధికారి నాగార్జున అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలోని స్త్రీశక్తి భవనంలో ఎపిఎమ్, జిల్లా పరిశ్రమల కేంద్రం సంయుక్తంగా ఉద్యమ్ రిజిస్ట్రేషన్ వర్క్‌షాప్‌పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా వ్యాపారవేత్తల ఎదుగుదల, వారికి లభించే ప్రభుత్వ ప్రోత్సాహకాలపై తెలియజేసారు. మహిళలు మంచి వ్యాపార ప్రణాళికలతో ముందుకు రావాలన్నారు. ప్రభుత్వాలందించే ముద్ర, పిఎంఇజిపి, పిఎంఎఫ్ఎం పథకాలను గురించి సహాయ సంచాలకుడు శంకరప్ప వివరించారు. బ్యాంకుల్లో రుణాలు పొంది వ్యాపారవేత్తలుగా ఎదగాలన్నారు. మహిళల ఆలోచన వ్యాపార ప్రస్థానం దేశ ప్రగతికి అసలైన ఇంధనమని ఎపిఎం సుబ్రమణ్యం అన్నారు. ముఖ్యంగా ఆహార ఉత్పత్తి రంగంలో ప్రభుత్వ రాయితీలుంటాయన్నారు. వెలుగు సిబ్బంది, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, సంఘమిత్రలు, మహిళలు పాల్గొన్నారు.




అవగాహన కల్పిస్తున్న అధికారులు

## గ్రామాల్లో గొడవలకు పాల్పడితే చర్యలు తప్పవు

పెండ్లిమర్రి, జూన్ 23, ప్రభాతవార్త:
హత్యాయత్నం కేసులో నిందితులైన కొత్తసంగటిపల్లి గ్రామానికి ఐదుగురు ముద్దాయిలను మంగళవారం రేపల్లి సమీపంలో పెండ్లిమర్రి పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 3 పట్టుడు కట్టలు, 2 వేట గొడ్డళ్లు స్వాధీనం చేసుకున్నారు అనంతరం నిందితులను కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం వారిని రిమాండ్‌కు పంపింది. అనంతరం ఎస్సై తులసీ నాగప్రసాద్ మాట్లాడుతూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని స్పష్టం చేశారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## అభయ ఆంజనేయ స్వామికి విశేష పూజలు

బద్వేలు అర్బన్, జూన్ 23, ప్రభాతవార్త
నిజ జ్యేష్ఠ మాసం రెండవ మంగళవారం సందర్భంగా పట్టణంలోని సిద్ధవటం రోడ్డులో గల శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో విశేష పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకులు వీరేశాచార్యులు ఆధ్వర్యంలో అభయ ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకం, ఆకు పూజ, సింధూరార్చనతో పాటు పలు ప్రత్యేక సేవలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక అభిషేక దాతలుగా కౌండిన్య గోత్రానికి చెందిన డాక్టర్ సత్యప్రసాద్, ఆయన సతీమణి హరిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అలాగే ప్రత్యేక ఉభయ దాతలుగా ఇనకాల కుప్పంకు చెందిన సుధాకర్, ఆయన సతీమణి దాక్షాయణి దేవి కుటుంబ సభ్యులు సేవలందించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. జ్యేష్ఠ మాసం సందర్భంగా నిర్వహించిన ఈ పూజలు ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగాయి.

## ప్రజా దర్బార్

జమ్మలమడుగు , జూన్ 23, ప్రభాతవార్త:
ప్రజల సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా జమ్మలమడుగు తెదేపా కార్యాలయంలో మంగళవారం టీడీపీ జిల్లా అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రిలో చూపించుకొప ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న పలువురు బాధితులు, సీఎంఆర్ఎఫ్ కోసం భూపేష్‌రెడ్డిని ఆశ్రయించారు. స్పందించిన ఆయన సీఎంఆర్ఎఫ్ కింద వచ్చిన సుమారు 75 దరఖాస్తులను పరిశీలించి వాటిపై వెంటనే సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.